

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

రాయల్స్ రాజసం



సంపుటి : 14 | సంచిక :91 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 31-03-2026 | పేజీలు :12 | వెల :03/-

# పీ4 కార్యక్రమం ఇచ్చిన తృప్తి మరేదీ ఇవ్వలేదు: సీఎం చంద్రబాబు

**మనం మనుషుల కోసం ఖర్చు చేస్తే దేవుడు మనకు మరింత ఇస్తారని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు.**



తిరుపతి, మార్చి 30: మనం మనుషుల కోసం ఖర్చు చేస్తే ఆ భగవంతుడు మనకు మరింత ఇస్తారని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కూడా గొప్ప వ్యక్తి అని.. అలాంటి వారిని నేటి తరంలో గుర్తించి వారికి తోడ్పాటునందిస్తే.. భవిష్యత్తులో ఎంతో తృప్తి కలుగుతుందన్నారు. సోమవారం తిరుపతిలోని మహిళా యూనివర్సిటీలో పీ4 తొలి వార్షికోత్సవంలో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బంగారు కుటుంబం, మార్గదర్శులతో ఆయన మాట్లాడారు. పూజ చేసేటప్పుడు మార్గదర్శి బాగుండాలని బంగారు కుటుంబం కోరుకోవాలన్నారు.బంగారు కుటుంబం కూడా మార్గదర్శి కావాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఆకాంక్షించారు. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో ఎదిగిన వారు.. వారి కుటుంబానికే పరిమితం కాకుండా గివ్ బ్యాక్ టూ సొసైటీ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ప్రజలకు సూచించారు సీఎం. అలాంటి సామాజిక బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. సమాజమే మన కుటుంబమని పేర్కొన్నారు. అందరూ బాగుంటేనే మనమూ బాగుంటామని తెలిపారు. చాలామంది వద్ద డబ్బు ఉంటుందని.. దానిని అర్థవంతంగా ఖర్చు చేయాలన్నారు. షార్ట్ టర్మ్, మిడ్ టర్మ్, లాంగ్ టర్మ్ గోల్స్ పెట్టుకుని పీ4 మార్గదర్శి పని చేయాలన్నారు. బంగారు కుటుంబాల వద్దకు మీరే మార్గదర్శులే వెళ్లాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. 2025లో ఉగాది రోజున పీ4ను ప్రారంభించామని ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. లక్షలాది మంది బంగారు కుటుంబాల జీవితాలకు తోడ్పాటునందించిన మార్గదర్శులకు ఈ సందర్భంగా పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు. పీ4 కార్యక్రమం ఇచ్చినంత తృప్తి మరే ఇతర కార్యక్రమమూ ఇవ్వలేదని సీఎం తెలిపారు. ఎన్నో పథకాలు, పింఛన్లు ఇచ్చినా సమాజంలో పేదరికం పోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా, చైనాలలో సైతం ఆర్థిక అసమానతలు ఉన్నాయని గుర్తు చేశారు. పీ4 భవిష్యత్తులో పేదరికంలేని సమాజానికి, ఆర్థిక అసమానతలులేని స్వర్ణాంధ్ర 2047 నిజం చేస్తుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. గతంలో ప్రారంభించిన జన్మభూమి ఒక స్ఫూర్తిదాయకమైన కార్యక్రమమని గుర్తు చేసుకున్నారు. పీ4 ఒకసారి ఆర్థిక సాయంచేసి వదిలేసే కార్యక్రమం కాదని సీఎం చంద్రబాబు వివరించారు. ఇదో ఉద్యమం, విప్లవమంటూ అభివర్ణించారు. ఈ సందర్భంగా చంద్రబాబును తమ యానాది కాలనీకి రావాలంటూ ఓ స్థానిక మహిళ ఆహ్వానించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఆ కాలనీకి వస్తానంటూ ఆమెకు హామీ ఇచ్చారు. వెబ్‌సైట్‌లో బంగారు కుటుంబాన్ని ఎంపిక చేసుకుని మార్గదర్శి తోడ్పడాలని సూచించారు. ప్రత్యేక అవార్డు ఇచ్చి సమాజంలో మార్గదర్శుల గౌరవం పెరిగేలా చేస్తామని ప్రపంచంలోని తెలుగు వారికి సూచించారు. ఇలాంటి ఉదాత్తమైన పనుల్లో వచ్చే గుర్తింపునకు సాటి లేదన్నారు. జిల్లా.. జిల్లా, నియోజకవర్గం.. నియోజకవర్గం పోటీపడి బంగారు కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు. ఇది ప్రపంచానికే ఆదర్శం కావాలని ఈ సందర్భంగా కోరారు సీఎం.

## ఏప్రిల్ 1 నుంచి జనాభా గణన మొదటి దశ :ఆర్‌జిఐ



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 2027 జనాభా గణన మొదటి దశ ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమవుతుందని భారత రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ మృత్యుంజరు కుమార్ నారాయణ్ సోమవారం తెలిపారు. ఈ జనాభా గణన ప్రక్రియ రెండు దశలో జరుగుతుందని, ఈసారి గణనను డిజిటల్‌గా నిర్వహిస్తారని ఈ సందర్భంగా నారాయణ్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో 31 లక్షల మంది డేటా సేకరించే అధికారులు, పర్యవేక్షకులు, లక్షకు పైగా రాష్ట్ర ప్రభుత్వం నియమించే జనగణన అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈసారి అదనంగా, నివాసితులు తమ వివరాలను వారే స్వయంగా నమోదు చేసుకోగలిగే సదుపాయం కల్పించారు. ఈ సదుపాయం కేవలం దేశంలో నివసించే వారికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. అయితే రెండో దశ ఎప్పుడు ప్రారంభమవుతుందో కొన్ని నెలల్లో తెలియజేస్తామని నారాయణ్ పేర్కొన్నారు.

## డీల్ త్వరగా కుదరకపోతే విధ్వంసమే -ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు



తమతో ఇరాన్ త్వరగా డీల్ కుదుర్చుకోకపోతే అక్కడి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లను, ఖర్గ్ ద్వీపాన్ని నామరూపాలు లేకుండా చేస్తామని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం హెచ్చరించారు. చర్చల్లో కొంత పురోగతి ఉన్నప్పటికీ త్వరగా ఒప్పందం కుదరాలని తేల్చి చెప్పారు. తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ హెచ్చరిక చేశారు. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ వెంటనే తెరవకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.

## నేవీ చీఫ్ అలీరెజా మృతిని ధృవీకరించిన ఇరాన్



టెహ్రాన్ : ఇజ్రాయిల్ దాడుల్లో నేవీ చీఫ్ అలీరెజా తంగ్సిరి మరణించినట్లు ఇరాన్ సోమవారం ధృవీకరించింది. గతవారం ఇజ్రాయిల్ చేసిన దాడిలో తీవ్రంగా గాయాలపాలైన అలీరెజా మృతిచెందారని తాజాగా గార్డ్స్ సెపా న్యూస్ వెబ్‌సైట్ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, హర్మూజ్ జలసంధిలో మైన్లు అమర్చి, దానిని దిగ్బంధించే ప్రయత్నాలకు బాధ్యుడైన వ్యక్తి తంగ్సిరిని వైమానిక దాడుల్లో తాము హతమార్చినట్లు ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కాట్స్ మార్చి 26 గురువారం ప్రకటించారు.

## భెల్‌కు రూ.13,500 కోట్ల భారీ ప్రాజెక్ట్




ఎన్‌టిపిసి నుంచి మెగా ఆర్డర్

హైదరాబాద్ : విద్యుత్ ఉత్పత్తి ఉపకరణాల సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్)కు తెలంగాణలో భారీ ప్రాజెక్టు దక్కింది. పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేయనున్న 3800 మెగావాట్ల సామర్థ్యం గల స్టేజ్2 సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం ఎన్‌టిపిసి లిమిటెడ్ నుండి సుమారు రూ. 13,500 కోట్ల భారీ ఆర్డర్‌ను పొందింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నోటిఫికేషన్ ఆఫ్ అవార్డ్ (ఎఒఎ)ను మార్చి 29న అందుకుంది. ఈ వివరాలను సోమవారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెల్లడించారు. ఈ కాంట్రాక్టులో భాగంగా బాయిలర్, టర్బైన్, జనరేటర్ (బిటిజి)ల రూపకల్పన, తయారీ, సరఫరా, స్థాపనతో పాటు సివిల్, స్ట్రక్చరల్ పనులను కూడా భెల్ చేపట్టనుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అవార్డు అందిన తేదీ నుండి 62 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది.

## కల్తీ నియంత్రణకు కొత్త మెకానిజం



30 రాష్ట్రంలో ఆహార కల్తీని నియంత్రించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే అమల్లో ఉన్న ఈగల్, హైడ్రా తరహాలోనే కల్తీ నివారణకు ప్రత్యేక మెకానిజం తీసుకొస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న కల్తీ నిరోధక చట్టాలను అధ్యయనం చేసి పటిష్ట చర్యలు చేపడతామని వెల్లడించారు. రాష్ట్రంలో 3.39 కోట్ల మందికి పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పథకం ప్రారంభమై ఏడాది పూర్తైన సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో శాసనసభ సెంట్రల్ హాల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు సన్నబియ్యంతో భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## లోక్‌సభ వేదికగా మావోయిస్టులకు అమిత్ షా వార్నింగ్



ఢిల్లీ: నక్సలిజం నిర్మూలనపై లోక్‌సభలో చర్చ మొదలైంది. మావోయిస్టులపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్టేట్‌మెంట్ ఇచ్చారు. మావోయిస్టుల ఏరివేతకు రేపే(మార్చి 31) డెడ్ లైన్ అని తెలిపారు. బస్తర్‌లో ప్రస్తుతం మావోలు లేరని.. మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వెల్లడించారు. బస్తర్‌లో ఆదివాసీలకు ప్రస్తుతం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. అభివృద్ధి దిశగా బస్తర్ ప్రాంతం ముందుకెళ్తోందని తెలిపారు.అభివృద్ధి లేదంటూ ఆయుధాలు పట్టుకోవడం సరికాదని హితవుపలికారు అమిత్ షా. ఆయుధాలు వీడని వారి అంతు చూస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## యుద్ధాన్ని ఆపాలంటూ అసెంబ్లీలో తీర్మానం



**అమెరికా, ఇజ్రాయెల్** – ఇరాన్ యుద్ధాన్ని ఆపేలా కేంద్రం చొరవ చూపాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టారు. మధ్యప్రాచ్యంలో యుద్ధం వల్ల దాదాపు 4 వేల మంది మరణించారని ఉపముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధ ప్రభావం ఆసియా దేశాలపై తీవ్రంగా పడుతోందని.. ఆర్థిక విధ్వంసం జరుగుతోందని తెలిపారు.

## కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు -ఏప్రిల్ 25న జెండా ఆవిష్కరణ



నిజామాబాద్, మార్చి 27: నూతన రాజకీయ పార్టీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
మంగళవారం 31/03/2026

# తిమ్మాపురం మోడల్ స్కూల్ లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు




**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..పదవ తరగతిలో సాధించిన మెరిట్ మార్కుల ఆధారంగా ఇంగ్లీష్ మీడియంలో ఎంపిసి, బైపిసి, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించబడతాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఏప్రిల్ 30, 2026 లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ ప్రవేశ ప్రక్రియలో ప్రభుత్వం నిర్దేశించిన రిజర్వేషన్ నిబంధనలు ప్రకారం సీట్లు కేటాయించబడతాయని, ఎంపికైన విద్యార్థుల జాబితాను మే 5న ప్రకటించి, మే 6న ధృవీకరణ పత్రాల పరిశీలన చేపడతారని తెలిపారు.ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు అత్యాధునిక ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఐఐటి-జెఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం 'మిషన్ మోడల్ మైండ్స్' ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి ఆఫ్-లైన్ దరఖాస్తులు స్వీకరించబడవని, అభ్యర్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ లోనే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఓసి, బిసి విద్యార్థులకు రూ.200, ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు రూ.150 ప్రభుత్వం ఫీజు నిర్ణయించిందన్నారు. మరింత సమాచారం కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించవ చ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు.

# పార్నపల్లెలో శక్తి టీం సిబ్బంది






**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 30:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లె గ్రామంలో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ డిఎన్ ప్రసాద్,వెంకటేశ్వర్లు,రఫీ పర్యటించారు. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఉత్తర్వుల మేరకు పార్నపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినిలకు ఎమర్జెన్సీ కాల్ 112 గురించి నోటచ్ గురించి వివరించారు. గుర్తు తెలియని వ్యక్తులతో అపరిచిత వ్యక్తులతో అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు వారు ఏదైనా తినుబండారపు వస్తువులు ఇస్తే అమ్మాయిలు తినరాదని పేర్కొన్నారు తెలిసిన వ్యక్తులు గాని తెలియని వ్యక్తులు గాని అమ్మాయిలు పట్ల చెడుగా ప్రవర్తించిన, తల్లిదండ్రులకు,తోటి ఉపాధ్యాయులకు తెలపాలని లేనిపక్షంలో 112 కు ఫోన్ చేయవలెనని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే,పోలీసులకు వెంటనే సమాచారం అంది ఇవ్వాలని పేర్కొన్నారు. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు శక్తి యాప్ గురించి వివరించి శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి అవగాహన కల్పించారు.

# రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా ఇన్చార్జిగా మలిగే.మనోహర్



**నంద్యాల ప్రతినిధి. మార్చి 30. (పల్లె వెలుగు ):**

రాష్ట్రీయ హిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్ కుమార్ ఉత్తర్వుల మేరకు నూతనంగా నంద్యాల జిల్లా ఇన్చార్జిగా మలిగే.మనోహర్ ని నియమించారు. ఈ సందర్భంగా కొన్ని ఏళ్లు గా హిందూ పరిరక్షణ, ధర్మం పరిరక్షణ కోసం తన వంతు ఎంతగానో కృషి చేశానని తన కష్టానికి ఫలితంగా నూతనంగా రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా ఇన్చార్జిగా నియమించడం చాలా సంతోషమని. ఇందుకు సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు, జిల్లా కమిటీ సభ్యులకు మలిగే. మనోహర్ ప్రత్యేక కృత్జతలు, తనపై ఎంతో నమ్మకంతో జిల్లా ఇన్చార్జిగా నియమించారని. వారి సూచన మేరకు తన వంతు హిందూ పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు, ధర్మ పరిరక్షణ, సనాతన ధర్మం పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

# సిమెంటు రోడ్లను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే బుడ్డా






**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 30:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గాలి చెన్నయ్యపాలెం గ్రామాలలో నిర్మించిన సిమెంట్ రోడ్లను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. సంత జూటూరు గ్రామంలో 93 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యే బుడ్డాకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఎలగాల రామచంద్రుడు, మహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ అయాజ్,అసిస్టెంట్ ఇంజనీరింగ్ వెంకట్రాముడు తహసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి,ఉపాధి హామీ పథకం ఏపీవో డాక్టర్ వసుధా రెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం తోపాటు వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గాలి చెన్నయ్యపాలెంలో గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో 63 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటు రోడ్డులను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాతో కలిసి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. కలెక్టర్ ఎమ్మెల్యే రాక సందర్భంగా చిన్నారులు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కంచర్ల లింగారెడ్డి, గ్రామ సర్పంచి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిపై అసెంబ్లీ తీర్మానం: అభివృద్ధి వ్యూహమా? రాజకీయ డ్రామాలా?.. ఎమ్మెల్సీ ఇసాక్ బాష





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఏపీ రాజకీయాల్లో మళ్లీ అమరావతి ప్రకంపనలు మొదలయ్యాయి. ఒకవైపు 2028 కల్లా రాజధానిని పూర్తి చేస్తామని కూటమి ప్రభుత్వం చెబుతుంటే.. మరోవైపు ఇదంతా ఒక 'డైవర్షన్ పాలిటిక్స్' అని వైసీపీ ప్రతిపక్షం మండిపడుతోంది. అసెంబ్లీలో తీర్మానం చేయడం కేవలం రెండో విడత ల్యాండ్ పూలింగ్ కోసం ఆడుతున్న డ్రామా అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అసలు అమరావతిలో జరుగుతున్నదేంటి? అభివృద్ధియా లేక కేవలం అప్పుల కుప్పా? ఈ అంశంపై నేడు నంద్యాల వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష అధ్యక్షతన వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా , వైసీపీ నేతలు మాట్లాడుతూ..."అమరావతిపై ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన తీర్మానం ఇప్పుడు చర్చనీయాంశంగా మారిందన్నారు. అధికారంలో ఉండి, అడ్డుకునే వారు ఎవరూ లేకపోయినా.. తీర్మానాల పేరుతో కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 2028 గడువు విధిస్తూనే, 'రాజధానిని ఎవరైనా మార్చేస్తారు' అనే ప్రచారం చేయడం.. కూటమి ప్రభుత్వం నేతలకు వారిపైనే నమ్మకం లేదని సూచిస్తోందని ఆరోపించారు." రాజధాని అమరావతి నిర్మాణం కొరకు ఖర్చుల లెక్కలు మొదటి దశకే లక్ష కోట్లు, రెండో దశకు మరో 50 వేల కోట్లు.. ఇలా దాదాపు 2 లక్షల కోట్ల రూపాయల భారాన్ని రాష్ట్రం మోయగలదా? అని కూటమి నేతలను సూటిగా ప్రశ్నించారు. టెండర్ల పారదర్శకతలో స్క్వేర్ ఫీట్‌కు 11వేల రూపాయలు ఖర్చు చూపడం వెనుక ఉన్న మతలబు ఏంటి? 4% ఎక్సెస్‌తో తమ అనుచరులకే కాంట్రాక్టులు కట్టబెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని విమర్శించారు. ప్లాట్లు ఎక్కడున్నాయో తెలియదు, రోడ్లు లేవు, అభివృద్ధి లేదు. అమరావతి పేరుతో రైతులను మభ్యపెడుతున్నారని విమర్శించారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని చెబుతూనే 47వేల కోట్ల అప్పులు చేయడం, 5వేల కోట్లు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లుగా ఇవ్వడంపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయని పేర్కొన్నారు. విపక్షాల ప్రధాన ఆరోపణ. అమరావతి నిజంగానే ఆంధ్రుల ఆత్మగౌరవ కేంద్రంగా మారుతుందా లేక అవినీతికి అడ్డాగా మారుతుందా? ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రెండో విడత పూలింగ్ వెనుక అసలు మాస్టర్ ప్లాన్ ఏంటి?లక్షల కోట్ల ఖర్చు.. అప్పుల భారం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై నీలినీడలు ముసురుతున్నాయన్నారు. రాజధాని నిర్మాణం టెండర్లలో గూడుపుఠాణి ఉందని, 4% ఎక్సెస్ వేయడం అవినీతికి తార్కాణం అన్నారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అయితే రూ. 47,000 కోట్ల అప్పు ఎందుకన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి కౌన్సిల్ నెంబర్స్ గోపవరం సాయినాథ్ రెడ్డి, రామలింగారెడ్డి, రాష్ట్ర అగ్రికల్చర్ జాయింట్ సెక్రెటరీ రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా, నంద్యాల జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, వైసిపి జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, వైసిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు రామసుబ్బయ్య, వైసిపి జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వైసిపి జిల్లా సెక్రటరీలు దేవ నగర్ బాషా, శివ నాగిరెడ్డి. మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా 'స్టార్ పురిటి మరియు చిన్న పిల్లల ఆసుపత్రి' ప్రారంభం



ఆసుపత్రిని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "స్టార్ చిల్డ్రన్స్ హాస్పిటల్" (స్టార్ పురిటి మరియు చిన్న పిల్లల ఆసుపత్రి) ఈరోజు అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల వంటి ఎదుగుతున్న పట్టణాల్లో చిన్నపిల్లలకు ప్రత్యేకమైన, అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం శు భపరిణామమని అన్నారు. చెన్నైలోని మెహతా హాస్పిటల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో శిక్షణ పొందిన డాక్టర్ కార్తికేయ కుమార్ వంటి నిపుణులు ఇక్కడ సేవలు అందించడం వల్ల, అత్యవసర స్థితిలో ఉన్న శిశువులను వేరే నగరాలకు తీసుకెళ్లే అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందించాలని, మానవీయ కోణంలో రోగులను సేవించాలని ఆసుపత్రి యాజమాన్యానికి మంత్రి ఫరూక్ సూచించారు.ఆసుపత్రి అధినేత డాక్టర్ కార్తికేయ కుమ్మిత మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో పురిటి సేవలతో పాటు, తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు (చీవశీఅఫ్శీశ్రీశీస్త్రఎ) ప్రత్యేక చికిత్సలు, 24 గంటల ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. తమపై నమ్మకంతో విచ్చేసిన అతిథులకు, పట్టణ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, డాక్టర్ ప్రియాం కుమ్మిత, కుమ్మితి శ్రీనివాసులు , డాక్టర్ రవి కృష్ణ, మనం వినయ్ కుమార్ , మిద్దె హుస్సేన్ , ఇంజనీర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల నియోజకవర్గంలో ఘనంగా గృహ ప్రవేశాల ఉత్సవం









**లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల నియోజకవర్గ పరిధి రైతు నగరంలోని శిల్పా నగర్ నందు నిర్మించిన గృహాలను ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 2,50,893 లక్షల ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నంద్యాలలో ఈ ఉత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సొంత ఇల్లు పొందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ కి మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, కోమలి హోటల్ మధు, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి , పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు, లబ్ధిదారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెల్లపురి గ్రామంలో ఘనంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపనలు చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్







**పల్లె వెలుగు గోస్పాడు.**

నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం తెల్లపురి గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం నాడు భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా విచ్చేసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు భూమిపూజ చేశారు. మంత్రి ఫరూక్ గ్రామంలో పూర్తయిన 9 రకాల అభివృద్ధి పనులను ప్రారంభించారు. తెల్లపురి కుందు నది నుండి దస్తగిరి స్వామి వరకు నూతనంగా నిర్మించిన సి.సి. రోడ్డు, జె.జె.ఎమ్ నిధుల కింద ఏర్పాటు చేసిన వాటర్ స్కీమ్, ఎస్.సి. కాలనీలలో సి.సి. రోడ్లు, డ్రైనేజీ కాలువలు మరియు స్మశాన వాటికకు రోడ్డు సౌకర్యం, గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ స్కూళ్లు మరియు పాఠశాలల అభివృద్ధి పనులు. నూతన పనులకు భూమిపూజ: మంత్రి ఫరూక్ సుమారు 1.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థాన పునరుద్ధరణ (జీర్ణోద్ధారణ) పనులకు భూమిపూజ నిర్వహించారు. వీటితో పాటు ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ మరియు మరికొన్ని సి.సి. రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం పల్లెల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని . ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు . తెల్లపురి గ్రామ పంచాయతీలో నేడు సుమారు 9 అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం, మరిన్ని కొత్త పనులకు శ్రీకారం చుట్టడం సంతోషకరం." అని తెలిపారు. "సుమారు 1.25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థాన జీర్ణోద్ధారణ పనులు చేపట్టడం జరిగిందని . గ్రామాల్లో భక్తిభావం, ఆధ్యాత్మికత పెంపొందేలా ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. గ్రామంలో సి.సి. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మరియు సురక్షితమైన తాగునీటి కోసం వాటర్ ప్లాంట్ వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి ద్వారా భావి తరాలకు మెరుగైన విద్యను అందిస్తామన్నారు అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించడమైనదని . గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి పనుల్లో భాగస్వాములై, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. రాబోయే రోజుల్లో తెల్లపురిని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు ఈ కార్యక్రమంలో తెల్లపురి గ్రామ సర్పంచ్ శ్రీమతి కాటంరెడ్డి సుధామణి, కే.సి. కెనాల్ డి.సి. ఛైర్మన్ మరియు గోస్పాడు మండల టి.డి.పి. అధ్యక్షులు కాటంరెడ్డి తులసీశ్వర రెడ్డి , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది మరియు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువతకు స్కిల్స్ ముఖ్యం.. లక్ష్యం 20 లక్షల ఉద్యోగాలు: మంత్రి టీజీ భరత్





**కర్నూలులో ఘనంగా జాబ్‌మేళా ప్రారంభం**

**17 కంపెనీల్లో 1125 ఉద్యోగాల భర్తీ**

**ప్రతి మూడు నెలలకోసారి జాబ్‌మేళాల నిర్వహణ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఒక్కరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని, యువత కేవలం డిగ్రీలతో సరిపెట్టుకోకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాలు (స్కిల్స్) పెంపొందించుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. సోమవారం కర్నూలు నగరంలోని బి.క్యాంప్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన భారీ జాబ్‌మేళాను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

నిరంతర ప్రక్రియగా జాబ్‌మేళాలు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత కోసం ప్రతి మూడు నెలలకోసారి జాబ్‌మేళా నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రస్తుత మేళాలో 17 ప్రముఖ కంపెనీలు పాల్గొని 1125 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగం సాధించిన యువత అదే సంస్థలో స్థిరపడి, మెరుగైన పనితీరుతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఓర్వకల్లుకు పారిశ్రామిక కళ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని భరత్ స్పష్టం చేశారు. "గతంలో చంద్రబాబు గారు ఓర్వకల్లుకు జైరాజ్ ఇస్పాత్ కంపెనీని తీసుకువచ్చారు. ఇప్పుడు అదే సంస్థ మరో రూ.6,000 కోట్ల పెట్టుబడితో విస్తరణకు సిద్ధమైంది. రాబోయే రోజుల్లో ఓర్వకల్లు పారిశ్రామిక హబ్‌గా మారబోతోంది" అని ధీమా వ్యక్తం చేశారు. ప్రైవేట్ రంగంతో పాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కళాశాల ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్, ఏపీఐఐసీ డైరెక్టర్ జగదీష్ గుప్తా, డీఎస్పీ మెహబూబ్ బాషా, పలువురు అధికారులు మరియు భారీ సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా చదరంగం జట్టు

**15 సంవత్సరాల లోపు జిల్లాస్థాయి ఓపెన్ బాల,బాలికల చెస్ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల జింకా ఆడిటోరియం లో నిర్వహించిన 15 సంవత్సరాల లోపు బాల,బాలికల నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్టు తరుపున పాల్గొనడానికి ఎంపికయ్యారు. బాలుర విభాగంలో మొదటి స్థానం శివ కార్తికేయ,రెండవ స్థానం హర్షిత్,మూడో స్థానం రషీద్ మహమ్మద్,నాలుగవ స్థానం భువన కార్తికేయ సాధించి బహుమతులు అందుకున్నారు. బాలికల విభాగంలో మొదటి స్థానం వెంకట దీక్షశ్రీ రెండవ స్థానం పద్మ నాగ నిఖిల,తృతీయ స్థానం ఆశ్రిత భారతి,నాలుగవ స్థానం తపస్య సాధించి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,ప్రధాన కార్యదర్శి జి.రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జూన్ నెలలో గుడివాడలో జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో ఎంపికైన జట్లు నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. గెలిచినవారు భవిష్యత్తు టోర్నమెంట్ లలో మళ్లీ గెలవడానికి, విజయం సాధించని వారు తదుపరి పోటీలలో విజయం సాధించడానికి క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన అవసరమని అన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు కాకుండా వివిధ విభాగాలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు.

ఈ బహుమతి ప్రధానోత్సవం లో డాక్టర్ రవి కృష్ణ తో పాటు జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి,ప్రకాశం డిస్ట్రిక్ట్ చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండారెడ్డి,ఎన్ ఆర్ జి అకాడమీ వైస్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ఆర్బిటర్ సుజాత, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల టౌన్ 38వ వార్డు నందమూరి నగర్ నందు నివాసం ఉంటున్న పేద ముస్లిం మహిళా వివాహానికి స్థానిక మంత్రి ఎన్ఎండి.ఫరూక్ వారి కుమారులు ఎన్ ఎం డి.ఫిరోజ్, ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాల మేరకు వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ వార్డు నందు ఎవరు మరణించిన, వార్డు నందు ఎవరి వివాహం జరిగిన వారికి ఆర్థిక సహాయం చేయడం జరుతుంది అని ఆయన అన్నారు.ఇప్పటికి దాదాపుగా వార్డు నందు 45 వివాహాలకు 30మంది మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కుటుంబ సభ్యులు మరియు స్థానిక టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కలెక్టర్ ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 30:**

నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఘన స్వాగతం లభించింది. సోమవారం బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం, నెమళ్ళ కుంట చెంచుగూడెంలో సిమెంటు రోడ్లు, కమ్యూనిటీ హాలు, నూతన పక్క గృహాలు, ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవాలకు కలెక్టర్, ఎమ్మెల్యే ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శోభారాణి, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి కంచర్ల లింగారెడ్డి, కలెక్టర్ రాజకుమారి గలియాను, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఇరువురిని గ్రామ పొలిమేర నుండి మేళ తాళాల మధ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్య కోలాటం ఆకర్షణగా నిలిచింది.

# అన్నదానానికి విరాళం



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తుడు విరాళం అందజేశారు. సోమవారం నంద్యాల పట్టణంలోని నూనెపల్లెకు చెందిన కొడాలి లక్ష్మీనారాయణ ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డికి రూ.10,500 వేలు భక్తితో అందజేశారు.విరాళం అందజేసిన దాతను శేష వస్త్రాంతో సత్కరించి, బాండు, ప్రసాదాలు అందజేశారు.

# రమాదేవి కులకర్ణి కథల సంపుటి గగ్గమ్మ పుస్తకావిష్కరణ



**హైదరాబాద్, మార్చి 30 పల్లె వెలుగు**

హైదరాబాద్ కూకట్ పల్లి పుచ్చల పల్లి సుందరయ్య విజ్ఞాన్ భవన్ లో తపస్వి మనోహరం అంతర్జాల మాస, వార పత్రిక, పబ్లికేషన్స్ సంస్థ,5వ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి.ఈసందర్భంగా ప్రముఖ రచయిత్రి, కవయిత్రి వ్యక్తిత్వ, వికాస నిపుణులు, తపస్వి మనోహరిలో "కాసేపు నాతో "శీర్షిక కాలమిస్ట్, రమాదేవి కులకర్ణి కథల సంపుటి "గగ్గమ్మ" పుస్తకావిష్కరణ ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, శ్రీ చంద్రప్రతాప్, కంతేటి, ప్రముఖ కవి, నటులు, సినీ గేయ రచయిత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణ నంది,ఉగాది పురస్కార గ్రహీత, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయ బంగారు పతక విజేతశ్రీ సాదనాల వెంకట స్వామీ నాయుడు,ప్రముఖ నవలా రచయిత, కథ, నవల, రేడియో, బుల్లితెర, సినిమా రచయిత, నటుడు, కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత, కళా రత్న, నంది అవార్డుల గ్రహీత శ్రీ పి. చంద్రశేఖర ఆజాద్,తపస్వి సంస్థ సిఈఓ నిమ్మగడ్డ అవినాష్ కార్తిక్, డైరెక్టర్స్ అఖిల, బుజ్జమ్మ, విజయ పాల్గొన్నారు.రచయిత్రి వివిధ పోటీలలో ప్రథమ బహుమతి గెలుచుకున్న ఇరవై రెండు కథల సమాహారమే గగ్గమ్మ అని విశ్లేషించారు.ఈ కార్యక్రమంలో కవులు కళా కారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్ల ఘాట్ రోడ్డు లో లారీ బోల్తా.. ట్రాఫిక్ జామ్



**మహానంది, పల్లె వెలుగు**

నల్లమల ఘాట్ రోడ్డులో సుమారు 5 కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆదివారం అర్ధరాత్రి నంద్యాల-గిద్దలూరు రహదారి నల్లమల ఘాట్ రోడ్డు చింతమాను సమీపంలోని దిమ్మెల మలుపు వద్ద లారీ బోల్తా పడింది. ఈ ఘటనలో క్లీనర్ కి గాయాలు కాగా నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సమాచారం. గిద్దలూరు నుంచి కందుల లోడుతో నంద్యాలకు వస్తుండడంతో ప్రమాదవశాత్తు బోల్తా పడిందని ప్రయాణికులు తెలిపారు. దీంతో నంద్యాల-గిద్దలూరు రహదారిపై రాకపోకలు పూర్తిగా స్తంభించి భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. సమాచారం అందుకున్న మహానంది-సిరివెళ్ల పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని వాహనాన్ని పక్కకు తొలగించారు. దీంతో సోమవారం ఉదయం నాలుగు గంటల వాహనాల రాకపోకలు మొదలయ్యాయి.

## ఎల్లార్తి గ్రామంలో సోలార్ స్టార్టర్ బాక్స్ దొంగతనం

**గుర్తు తెలియని వ్యక్తుల దొంగతనండ రైతులు ఆందోళన**

**నలుగురు రైతుల పొలాల్లో సోలార్ పరికరాలు అపహరణ**



**హోళగుంద పల్లె వెలుగు మార్చి 30**

ఎల్లార్తి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలకు పాల్పడటం రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. గ్రామానికి చెందిన గొల్ల ఎంకప్ప, గొల్ల శేషప్ప, నరసరెడ్డి, మాల ఈశ్వరప్ప నలుగురు రైతుల పొలాల్లో రాత్రి చొరబడి సోలార్ స్టార్టర్ బాక్సులు మరియు ఇతర వ్యవసాయ పరికరాలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు.ఈ ఘటనతో రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వ్యవసాయానికి కీలకమైన పరికరాలు దొంగతనానికి గురవడంతో పంటల సాగు పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది.

# ఆరోగ్యకరమైన సమాజమే ముఖ్యమంత్రి ఆలోచన









**కలెక్టర్ రాజకుమారి గనియా**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 30:**

రాష్ట్రంలో ఆరోగ్యకరమైన సమాజాన్ని చూడాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానమని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ అన్నారు. పి 4 కార్యక్రమంలో భాగంగా సోమవారం బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమళ్ల కుంట చెంచుగూడెంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ హాలును, ఆర్ఓ ప్లాంట్ ను, నూతనంగా నిర్మించిన గృహాలను వారు ఇరువురు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిసి పాలెం సర్పంచి కంచర్ల శోభారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ రాజకుమారి గని యా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 50 వేల గృహాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందని, నంద్యాల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో 1987 గృహాలను ప్రారంభించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గృహాలు ప్రారంభమైన తర్వాత మీ ఇంటికి మేమే వచ్చి పూజలు నిర్వహించి కొత్త బట్టలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ఉందని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఎప్పటికప్పుడు వాటిని అందిపుచ్చుకొని జీవనోపాధిని మెరుగుపరుచుకొని, ఉన్నతమైన జీవన ప్రమాణాలను కలిగి ఉండాలని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని చూడాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమని దానికి మన వైపు నుండి మన వంతు కృషి చేయాలని అన్నారు. గ్రామాలు మండలాలు జిల్లాల వారీగా కృషి చేస్తే రాష్ట్రం అభివృద్ధి పదం వైపు పరుగులు పెడుతుందని అన్నారు. అట్టడుగు స్థాయి ఉన్నవారికి పై స్థాయిలో ఉన్నవారు సహాయం చేస్తే, వారికి మీరే మార్గదర్శకులుగా ఉంటారని అన్నారు. దీని ద్వారా మరి కొంతమందికి సహాయం చేస్తే స్ఫూర్తిదాయకంగా ఉంటారని దిశా నిర్దేశం చేస్తారని అన్నారు. అవకాశాలు సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గిరిజనులకు సూచించారు. 2024 సంవత్సరంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు చెంచులతో ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేయమని అప్పట్లో కోరడం జరిగింది అన్నారు. నియోజకవర్గంలో చెంచుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని లోకేష్ కు సూచించడం జరిగింది అన్నారు. ఆరోజు ఇచ్చిన హామీ మేరకు గిరిజన గూడెంలలో నూతన గృహాలు కట్టించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారాలు అందిస్తూ ఉన్నాయని అన్నారు. నెమళ్ల కుంట చెంచుగూడెంలో ఇప్పటికే 26 గృహాలు పూర్తి చేయించడం జరిగిందని, మిగతా 13 గృహాలు కూడా కట్టించి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. చెంచు కుటుంబాలు బాగుపడాలన్న ఉద్దేశంతో నాటి స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రత్యేకంగా ఐటీడీఏ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆనాడు నందమూరి తారక రామారావు, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాలుగా ఉన్నత స్థాయికి తెచ్చారని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలను వినియోగించుకొని సమాన స్థాయికి అభివృద్ధిలోకి రావాలని ఎమ్మెల్యే బుడ్డా సూచించారు. మీరు అభివృద్ధిలోకి రండి, మేము మీకు తోడుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే బుడ్డా గిరిజనులకు భరోసా ఇచ్చారు. నెమళ్ల కుంట తోపాటు, మండలంలోని నారపురెడ్డి కుంటను కూడా కలెక్టర్ దత్తత తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. నారపరెడ్డి కుంటను కూడా దత్తతను తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇవ్వాలని ఎమ్మెల్యే కోరిన మేరకు కలెక్టర్ అంగీకరించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి రెండు చెంచుగూడెంలలో కలెక్టర్ పర్యటిస్తే గిరిజనుల కుటుంబాలు బాగుపడే అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నన్నాళ్ళు కలెక్టర్ ను ఇక్కడి నుండి పోనివ్వమని, జిల్లాలో కలెక్టర్ సేవలను వినియోగించుకుంటామని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ ఈ నాగరాజు, డి ఇ, ఏఈలు అయాజ్ వెంకట్రాముడు, స్పెషల్ ఆఫీసర్ లీలావతి, తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, ఏపీవో వసుధ రెడ్డి, ఎస్ఐ జగన్మోహన్ ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ లక్ష్మీనరసింహ, డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి కంచర్ల లింగారెడ్డి తోపాటు వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ. 32.29 లక్షలు







**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో సోమవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. 31 రోజులకు గాను హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా దేవస్థానానికి రూ.32,29 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రధాన ఆలయాల్లోని హుండీల ద్వారా రూ.31,91,727 లక్షలు, అన్న ప్రసాదం ద్వారా రూ.22,986 వేలు, గో సంరక్షణ ద్వారా రూ.14,683 వేలు, మొత్తం రూ.32,29,396 లక్షలు వచ్చిందన్నారు.ఈ లెక్కింపులో కార్యక్రమంలో బండిఆత్మకూరు గ్రూప్ టెంపుల్ ఈవో ఏ. నాగప్రసాద్,దేవస్థాన ఏఈవో వై.మధు, పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు నాగ మల్లయ్య, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, పలు జిల్లాల శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్,తిరుమల బాలాజీ సేవా సమితి సేవకులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రకు అవాంఛనీయ సంఘటనలకు తావులేదన్న పోలీసులు





**చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు డిఎస్పి వెంకటరామయ్య హెచ్చరిక**

**హోళగుంద పల్లె వెలుగు మార్చి 30**

హోళగుందలో ఏప్రిల్ 2వ తేదీన జరగబోయే హనుమాన్ శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించేందుకు హోలగుంద పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి సమావేశ కార్యక్రమాన్ని సోమవారం పోలీసు అధికారులు నిర్వహించారు. ఈ సమావేశానికి పత్తికొండ డిఎస్పి శ్రీ వెంకటరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ శోభాయాత్ర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శాంతి భద్రతలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ సమావేశంలో ఆలూరు సిఐ రవి శంకర్ రెడ్డి , హోలగుంద ఎస్సై దిలీప్ కుమార్, హోలగుంద ఇన్చార్జి ఎమ్మార్వో నిజాముద్దీన్ అలాగే వివిధ మత పెద్దలు, ప్రజలు పాల్గొనారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యత, వేగం ఉండాలి: డీఆర్ఓ వెంకట నారాయణమ్మ

**ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**రీ-ఓపెన్ అర్జీలపై నిరంతర పర్యవేక్షణ అవసరం**

**కలెక్టరేట్‌లో ఘనంగా 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు అత్యంత ప్రాధాన్యతతో, నాణ్యతతో కూడిన పరిష్కారాన్ని అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) సి. వెంకట నారాయణమ్మ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (గ్రా+వా) కార్యక్రమంలో ఆమె పాల్గొని, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. పెండింగ్ లేకుండా చర్యలు ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. అధికారులు తమ పరిధిలోని అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పరిశీలించి, ఎక్కడా పెండింగ్ లేకుండా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్లు (సమాధాన పత్రాలు) స్పష్టంగా ఉండాలని, బాధితులకు అర్థమయ్యే రీతిలో సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. రీ-ఓపెన్ అర్జీలపై నజర్ ఒకసారి పరిష్కరించిన అర్జీలు మళ్లీ రీ-ఓపెన్ అవుతున్నాయంటే, అక్కడ పరిష్కారం సరైన రీతిలో జరగలేదని అర్థమని ఆమె గుర్తుచేశారు. అటువంటి రీ-ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని, అవి మళ్లీ పెండింగ్‌లో పడకుండా సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరారు. పాల్గొన్న అధికారులు ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ భూ సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మరియు ఇతర వ్యక్తిగత సమస్యలపై డీఆర్ఓకు వినతి పత్రాలు అందజేశారు.

# పేదవాడి సొంతింటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి టీజీ భరత్





**జిల్లాలో ఘనంగా 2.50 లక్షల గృహ ప్రవేశాల కార్యక్రమం**

**లబ్ధిదారులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన మంత్రి, కలెక్టర్**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహ యోగం: కలెక్టర్ డా. ఏ. సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 2.50 లక్షల గృహ ప్రవేశాల కార్యక్రమంలో భాగంగా కర్నూలు నగరం జోహారాపురంలోని నజీబున్నిసా బేగం, షేక్ గౌస్ బాషా నూతన గృహ ప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున నూతన వస్త్రాలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లు ఒక ఎమోషన్ – మంత్రి టీజీ భరత్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు అనేది ఒక భావోద్వేగంతో కూడిన కల అని, దానిని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో సాకారం చేస్తోందని అన్నారు. ౣపీఎం పథకం ద్వారా లబ్ధిదారులకు రూ. 2.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందుతుందని, అర్హులైన వారందరూ దీనిని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం 'పురసేవ' (గ్రాబతీఖావఖు) యాప్‌ను వాడుకోవాలని, ఇందులో నమోదయ్యే ఫిర్యాదులు నేరుగా ముఖ్యమంత్రి డాష్‌బోర్డుకు అనుసంధానించబడి ఉంటాయని వివరించారు. జిల్లాలో గృహ నిర్మాణ ప్రగతి – కలెక్టర్ డా. ఏ. సిరి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ.. 'స్వర్ణాంధ్ర ఏ 2047' లక్ష్యాల్లో భాగంగా అందరికీ ఇల్లు ఉండాలనేది ప్రభుత్వ సంకల్పమన్నారు. ౣపీఎం 2.0 అర్బన్: జిల్లాలో 2,600 ఇళ్లు మంజూరవ్వగా, 1,000 ఇళ్ల గ్రౌండింగ్ పూర్తయింది. మిగిలినవి అక్టోబర్ లోపు పూర్తి చేస్తాం. గ్రామీణ ప్రాంతం: ౣపీఎం 2.0 కింద 30,000 మంది అర్హులను గుర్తించాం. వీరికి ఒక్కో యూనిట్‌కు రూ. 2.39 లక్షల సాయం అందుతుంది. పాత ఇళ్లు: గతంలో మంజూరైన 53,000 ఇళ్లలో 30,000 పూర్తయ్యాయి. మిగిలిన 20,000 ఇళ్లను సెప్టెంబర్ 2026 లోపు పూర్తి చేస్తాం. అదనపు సాయం: ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు అదనంగా రూ. 50 వేల నుండి రూ. 70 వేల వరకు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు కర్నూలు శరీన్ నగర్‌లో లబ్ధిదారులు నాగన్న, లక్ష్మీదేవిల గృహ ప్రవేశ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పార్కు స్థలం ఆక్రమణపై జిల్లా కలెక్టర్‌కు బీజేపీ ఫిర్యాదు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలోని 19వ వార్డు పరిధిలో గల చంద్రశేఖర్ నగర్, జోహరాపురం రోడ్డులో ఉన్న పార్కు స్థలాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం వారు జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక విన్నపాన్ని సమర్పించారు. వార్త వివరాల్లోకి వెళ్తే: చంద్రశేఖర్ నగర్ లోని పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని గతంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పార్కు స్థలంగా గుర్తించారని, అయితే ప్రస్తుతం ఆ స్థలంపై కొందరు అక్రమంగా కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారని బీజేపీ కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి ఉలిందకొండ రవి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నటేశ్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలతి, జిల్లా కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఈసీ సభ్యులు రవితేజ, కల్లూరు మండల సెక్రటరీ శివలింగం మరియు ఇతర స్థానిక నివాసితులు పాల్గొని కలెక్టర్‌కు తమ గోడును విన్నవించుకున్నారు. ప్రధాన డిమాండ్లు: పార్కు స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలి. కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రజల సౌకర్యార్థం కేటాయించిన పార్కు స్థలాన్ని పరిరక్షించి, దానిని తిరిగి స్వాధీనం చేసుకోవాలి. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

# ఆటో డ్రైవర్‌కు ఏడాది జైలు శిక్ష: కోర్టు సంచలన తీర్పు

**అజాగ్రత్తగా ఆటో నడిపి వ్యక్తి మరణానికి కారణమైనందుకు శిక్ష**

**రూ. 3,500 జరిమానా విధించిన కర్నూలు మొబైల్ కోర్టు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



అతివేగంగా, అజాగ్రత్తగా ఆటో నడిపి ఒక వ్యక్తి మరణానికి కారణమైన ఆటో డ్రైవర్‌కు ఏడాది సాధారణ జైలు శిక్ష విధిస్తూ కర్నూలు జేఎఫ్‌సీఎం స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి ఎస్. అనూష సోమవారం తీర్పు వెలువరించారు. కేసు వివరాల్లోకి వెళ్తే: 2017 ఫిబ్రవరి 21వ తేదీన సంజామల మండలం, చిన్న కానాల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రొక్కం వెంకటయ్య (తండ్రి: చిన్న వెంకన్న) తన ఆటో (ఊ్రా 21 ౧౨ 6202)ను అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ఓర్వకల్లు సమీపంలోని తిప్పాయిపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడమే కాకుండా, ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల దర్యాప్తు: బాధిత కుటుంబానికి చెందిన చిన్న మూగి తిమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఓర్వకల్లు ఎస్ఐ ఎం. చంద్రబాబు నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నేరం రుజువు కావడంతో పోలీసులు కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. తీర్పు వివరాలు: ఈ కేసుపై విచారణ చేపట్టిన గౌరవ న్యాయమూర్తి ఎస్. అనూష, సాక్ష్యాధారాలను పరిశీలించి ముద్దాయిపై నేరం రుజువైనట్లు నిర్ధారించారు. ఈ మేరకు ముద్దాయి రొక్కం వెంకటయ్యకు ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు 3,500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని యెడల అదనపు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాలు తీసే వారికి ఈ తీర్పు ఒక హెచ్చరిక అని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు.?

# విధులు నిర్వహించని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వెంకటయ్య ని సస్పెండ్ చెయ్యాలి. ఎస్ఎఫ్ఐ





**పోరుమామిళ్ల, మార్చి 30 (పల్లె వెలుగు)**

మండలంలోని విద్యా వ్యవస్థ సక్రమంగా కొనసాగేందుకు కీలక పాత్ర పోషించాల్సిన మండల విద్యాశాఖ అధికారి (ఎం ఈ ఓ) వెంకటయ్య తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించకుండా దుమ్మాలు కొడుతూ బయట షికారులు కొడుతున్నారని సోమవారం పోరుమామిళ్ల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద  ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి. అన్నారు ఈ సందర్భంగా వారు  మాట్లాడుతూ....పాఠశాలల పర్యవేక్షణలో నిర్లక్ష్యం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఆలస్యం, విద్యార్థుల విద్యా ప్రమాణాలపై తగిన శ్రద్ధ లేకపోవడం వంటి అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి.ప్రభుత్వం నిర్దేశించిన విధానాలు, పథకాలు పాఠశాల స్థాయికి సక్రమంగా చేరడం లేదు. దీనివల్ల విద్యార్థులు నష్టపోతున్నారు. అలాగే, పాఠశాలల్లో మౌలిక వసతుల లోపాలు ఉన్నందున వారికి దృష్టికి తీసుకువెళ్లే సందర్భంలో ఎన్నోసార్లు చెబుదామని వెళ్లిన సందర్భంలో ఆఫీసులకు దుమ్మా కొడుతూ బయట శిఖర్లకు అలవాటు పడుతున్న ఎంఈఓ 1 వెంకటయ్య గారి పై వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పోరుమామిళ్ల మండలంలోని సమస్యలు అనేకమార్లు తీసుకువెళ్లిన ఇంతవరకు వాటి పరిష్కారం కోసం ఏమాత్రం కృషి చేయడానికి ముందుకు రావట్లేదని వారన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మండల విద్యాశాఖ అధికారిపై విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకోవాలని మా విజ్ఞప్తి. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా బాధ్యతాయుతంగా వ్యవహరించే అధికారులను నియమించాలని కోరుతున్నాము.

# కాసాలలో ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



నర్సాపూర్ మార్చి 30. పల్లె వెలుగు

దక్షిణ ఇండియ సంఘము మెదక్ అధ్యక్ష హత్నూర మండలం సి యస్ ఐ చర్చి పాస్టొరెట్ కొన్యాల కాసాల గ్రామలలో ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు నిర్వహిచ్చారు స్త్రీలు యవ్వనస్థులు చిన్నాపిల్లలు కజ్జూరపు తాటి మట్టాలు పట్టుకొని పాటలు పడుతూ జయం జయం హాలేలుయా హొసన్నకు విజయం అంటు గ్రామ ప్రధానవిధుల్లో ఊరేగింపు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో దైవ సేవకులు రెవరెడ్ యన్,అమృతయ్య రేవారెడ్ కాంతారావు, మట్టల ఆదివార పర్వదినం గురించి ప్రతేక సందేశం ఇచ్చారు యేసుక్రీస్తు ఏరూషలేము లోనికి రాజుగా ప్రవేశించి విజయవంతమైన దిననికి గుర్తు అని ఇది ఈస్టర్ కు ముందువచ్చే ఆదివారం నాడు ప్రజలు తాటిమట్టలతో విజయ ద్వానులు చేస్తూ యేసుక్రీస్తు ప్రభువును హహ్వానించారు. వినయం విధేయత క్రీస్తు రాజారికాన్ని సూసితుంది ఇది యేసుక్రీస్తు శ్రమలవారానికి ప్రారంభం మట్టల ఆదివారం అనగా యేసుక్రీస్తు గర్వంతో కాకుండా వినయంతో గాడిదపిల్లపై యెరూషలేంలోనికి ప్రవేశించారు గనుక ఇది మానాజీవితాల్లో కూడా వినయం విధేయత దినత్వం ముఖ్యమని జనులు తమ వస్త్రాలను తాటి మట్టాలను దారిలోపరిచి యేసును ఆరాధించారు గనుక నేడు మానం మన హృదయాలను ఆయనకు అప్పగించి ఆయనను మన జీవితాల్లోకి రాజుగా అంగీకరిచాలన్నారుఇది కేవలం ఒక ఉత్సహం కాదు మన పాప విమోచన కొరకు యేసు సిలువయాత్రకు నాంది పలికినరోజు గనుక ఆయన మన నిజనైనా రక్షకుడు అని అంగీకరించాలి మన హృదయాలను వినయంతో నింపుకొని క్రీస్తుకు స్వాగతం పలికే పవిత్ర దినమే మట్టల ఆదివారం అన్నారు ఇట్టి పర్వ దీనాన్ని పురస్కరిచుకొని గ్రామప్రజలకు పెద్దలకు కుడివచ్చినా క్రైస్తవ సంఘ మంతటికిని మట్టల ఆదివారం ప్రతేక శుభాకాక్షలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో దైవ సేవకురాలు ప్రమీలమ్మగారు స్త్రీలు యవ్వనస్థులు చిన్నాపిల్లలు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# మేచరాజుపల్లిలో శతాధిక వృద్ధురాలు మృతి

106 సంవత్సరాల వయస్సులో 5 తరాలను చూసిన అదృష్టవంతురాలు.





మహబూబాబాద్, మార్చి 30 పల్లె వెలుగు

మహబూబాబాద్ జిల్లా మేచరాజుపల్లి గ్రామంలో శతాధిక వృద్ధురాలు కొమ్మినేని తిరుపతమ్మ మరణం గ్రామాన్ని విషాదంలో ముంచెత్తింది. 106 సంవత్సరాల సుదీర్ఘ జీవితం గడిపిన ఆమె, ఆదివారం సాయంత్రం కన్ను మూయడంతో కుటుంబ సభ్యులు మాత్రమే కాకుండా గ్రామస్థులంతా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన కొమ్మినేని తిరుపతమ్మ ఒక గొప్ప జీవన గాథకు నిదర్శనం. సాధారణ కుటుంబంలో జన్మించి, ఎన్నో కష్టసుఖాలు ఎదుర్కొంటూ, కాలానుగుణంగా మారుతున్న ప్రపంచాన్ని ప్రత్యక్షంగా చూసిన అరుదైన వ్యక్తిగా ఆమె నిలిచారు. ఆమెకు ఒక్కడే కుమారుడైన కొమ్మినేని సోమయ్య ఉండగా, ఆయన ద్వారా నలుగురు మనుమలు సుధాకర్, వెంకన్న, యాకయ్య, వీరన్నలు ఉన్నారు. వీరందరికీ వివాహాలు జరగడంతో పాటు, వారి పిల్లలు కూడా పెళ్లిళ్లు చేసుకుని తమ కుటుంబాలను విస్తరించారు. ఈ విధంగా తిరుపతమ్మ ఐదు తరాల వారిని తన కళ్లారా చూసే అదృష్టం పొందారు. ఇటీవలే ఆమె 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు ఎంతో ఘనంగా శతదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆ వేడుకల్లో తిరుపతమ్మ ఆనందం, చిరునవ్వు అందరినీ ఆకట్టుకుంది. ఇంటిల్లిపాది సంతోషంతో నిండిన ఆ ఇంటిలో, నిన్నటివరకు హర్షోత్సాహాలు కనిపించగా, ఈరోజు విషాద ఛాయలు అలుముకున్నాయి. గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న తిరుపతమ్మ చివరకు ఆదివారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. ఆమె మృతి కుటుంబ సభ్యులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముఖ్యంగా ఇప్పటికే నాలుగు తరాలను చూసిన కుమారుడు సోమయ్య చిన్న పిల్లాడిలా విలపించడం అక్కడ ఉన్న వారిని కలచివేసింది. తల్లి కోల్పోయిన బాధ ఎంత లోతైనదో ఆయన ఆవేదన స్పష్టంగా తెలియజేసింది. తిరుపతమ్మ మరణంతో మేచరాజుపల్లి గ్రామం ఒక గొప్ప వృద్ధురాలిని కోల్పోయింది. ఆమె జీవితం కుటుంబానికి మాత్రమే కాదు, గ్రామానికి కూడా ఒక స్ఫూర్తిదాయక గాథగా నిలిచిపోతుంది. ఆమె చూపిన విలువలు, ప్రేమ, కుటుంబ బంధాలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయి.

# 4' అంటే కేవలం నగదు బదిలీ కాదు.. నిరుపేదల తలరాత మార్చే సామాజిక విప్లవం: మంత్రి టీజీ భరత్





ఘనంగా 'పి4 వార్షికోత్సవ స్వర్ణాంధ్ర ఏ 2047' వేడుకలు

జిల్లాలో 59 వేల 'బంగారు కుటుంబాల' దత్తతే లక్ష్యం

మంత్రి టీజీ భరత్ సేవలను కొనియాడిన కలెక్టర్.. ఘన సన్మానం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 4 కాన్సెప్ట్ కేవలం ప్రభుత్వ ధన సహాయానికి పరిమితం కాదని, అది భావి తరాల జీవన ప్రమాణాలను మార్చే ఒక గొప్ప ఆలోచన అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "పి4 వార్షికోత్సవ స్వర్ణాంధ్ర ఏ 2047" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డబ్బు కంటే మార్గదర్శకత్వం ముఖ్యంఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎస్ఆర్ అంటే కేవలం నిధులు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదని, కానీ 4 ద్వారా నిరుపేద (బంగారు) కుటుంబాలను దత్తత తీసుకుని వారి పిల్లల విద్య, వైద్యం, ఆలోచనా విధానంలో మార్పు తేవడమే అసలైన ఉద్దేశమన్నారు. జిల్లాలో 59,000 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాల్సి ఉందని, ఇందుకోసం వైద్యులు, వ్యాపారవేత్తలు, రియల్టర్లు మార్గదర్శకులుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అర్హులైన వారిని గుర్తించి భాగస్వాములను చేయాలని సీపీఓను ఆదేశించారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని సింగపూర్, దుబాయ్ దేశాలను ఉదాహరణగా చూపారు. పేదరిక నిర్మూలనే లక్ష్యం: కలెక్టర్ డా. ఏ. సిరి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ.. సమాజంలోని 10% మంది సంపన్నులు, ఉన్నత స్థితిలో ఉన్నవారు వెనుకబడిన 20% మందిని దత్తత తీసుకుని అభివృద్ధి చేయడమే ఈ పథకంలోని కీలక అంశమని వివరించారు. జిల్లాలో ఇప్పటికే ఈ పథకం ద్వారా ఆదోనిలో ఐరన్ బ్రిడ్జి నిర్మాణం, మంత్రాలయంలో తాగునీటి పైపులైన్ పనులు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 91 వేల కుటుంబాలు మార్గదర్శకులుగా నమోదయ్యాయని, 32 వేల కుటుంబాలకు నేరుగా చేయూత అందిందని వెల్లడించారు. మంత్రి టీజీ భరత్‌కు ఘన సన్మానం సామాజిక సేవా రంగంలో మంత్రి టీజీ భరత్ అందిస్తున్న నిరుపమాన సేవలను కలెక్టర్ కొనియాడారు.టీబీ రోగుల పోషకాహారం కోసం రూ. 15 లక్షలు. అమరావతిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి రూ. కోటి.జీజీహెచ్ పే బ్లాక్స్ కోసం రూ. కోటి.(ఉర్దూ యూనివర్సిటీకి రూ. కోటి విరాళం ఇచ్చినందుకు మంత్రిని కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అనంతరం మార్గదర్శకులు విజయమ్మ, డా. సుధాకర్ రావు, తిరుపల్ రెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, ఆర్సనల్ మెటల్ ఎగ్జిక్యూటివ్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, సీపీఓ భారతి, జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వైభవంగా విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారం

గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్‌లో మహోత్సవం

ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

కుర్చీలు అలంకరించిన నూతన డైరెక్టర్లు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మార్చి:30

విజయవాడ సమీపంలోని గొల్లపూడిలో గల బీసీ సంక్షేమ భవనం సోమవారం కోలాహలంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ నూతన డైరెక్టర్ల ప్రమాణస్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి. ఉమాదేవి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ప్రజా సేవకు పునరంకితం కావాలి: సామినేని ఉదయభాను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్లు సమాజంలోని అట్టడుగున ఉన్న విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వ ఫలాలను చేరవేయడంలో వారధిలా పనిచేయాలని ఆకాంక్షించారు. ఘనంగా ప్రమాణస్వీకారం అనంతరం చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ సమక్షంలో నూతన డైరెక్టర్లు పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా విశ్వబ్రాహ్మణుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తమ కార్పొరేషన్ అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు



అప్పగించిన ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తరలివచ్చిన నేతలు, బంధుమిత్రులు ఈ మహోత్సవంలో విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన డైరెక్టర్లకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానాలు చేశారు. బీసీ సంక్షేమ భవన్ అంతా విశ్వబ్రాహ్మణ నాయకుల నినాదాలతో మార్మోగింది.

# ఖాసీంపేట బేతెస్థ లో ఘనంగా మట్టల ఆదివారం పండుగ





క్రైస్తవ్యం మతం కాదు ఒక మార్గం

బిషప్ దుర్గం హెప్సిబా ప్రభాకర్

ఆర్చ్ బిషప్ మర్రికంటి పీస్ హై హిమ్ మోసెస్

సూర్యాపేట ప్రతినిధి మార్చి:30 పల్లె వెలుగు

సూర్యాపేట పట్టణ కేంద్రం 4వ వార్డు ఖాసీంపేట బేతెస్థ మినిస్ట్రీస్ - ప్రార్ధన మందిరం లో బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఘనంగా మట్టల పండుగను బేతెస్థ ఖాసీంపేట, కాల్వపల్లి చర్చిలలో నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవులు భక్తి, శ్రద్ధలతో జరుపుకునే అత్యంత ప్రముఖమైన పండుగలో మట్టల ఆదివారం ఒకటి అనీ దీనిని పామ్ సండే అని కూడా అంటారనీ, శ్రమలకాలం (లెంట్ డేస్) లో దీనిని జరుపుకుంటారనీ అన్నారు.ఈత, ఖజ్జుర, తాటి ఆకులను విజయం, శాంతి, నిత్యజీవం కు సంకేతంగా భావిస్తారనీ యేసును రాజుగా కాకుండా ఆధ్యాత్మిక రక్షకుడిగా క్రైస్తవులు స్వీకరించిన రోజునే పామ్ సండే అంటారని తమ పాపాలను రక్షించడానికి యేసు క్రీస్తూ భూలోకమునకు వచ్చి చనిపోయి మళ్లీ తిరిగి లేచారనేది గుర్తు చేసుకుంటూ పామ్ సండేననీ సెలబ్రేట్ చేసుకుంటారనీ చర్చ్‌లను ఈత మట్టలతో డెకరేట్ చేస్తారనీ, వీటిని పట్టుకుని ఊరేగిస్తూ యేసు క్రీస్తూ ప్రవచనాలు చెప్తూ పాటలు పాడతారనీ మట్టల ఆదివారం అనేది ఈస్టర్‌కు ముందు వచ్చే ఆదివారం, యేసుక్రీస్తు యెరూషలేములోకి విజయవంతంగా ప్రవేశించిన జ్ఞాపకార్థం క్రైస్తవులు జరుపుకునే పవిత్ర దినం ప్రజలు యేసును రాజుగా ఆహ్వానించిన సంఘటనకు ఇది ప్రతీక అనీ ఇది పరిశుద్ధ వారానికి ప్రారంభం మరియు లెంట్ కాలంలో ఆరవ ఆదివారం మట్టల ఆదివారం యేసు క్రీస్తూ గాడిద మీద యెరూషలేములోకి ప్రవేశించినప్పుడు, ప్రజలు తమ దుస్తులను, తాటి కొమ్మలను దారిలో పరిచి "హోసన్నా" అని నినాదాలు చేస్తూ ఊరేగింపులు జరుపుతూ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్చ్ బిషప్ మర్రికంటి పీస్ హై హిమ్ మోసెస్,పాస్టర్ కొమ్ము హోసన్నా,కాల్వపల్లి సర్పంచ్ సంద్రపంగు వెంకన్న, బుడిగే నాగరాజు, పిల్లి నాగేశ్వర రావు, ఆదిమాళ్ళ బాబు,మామిడి యాకోబు, వల్లెపు సురేష్, కళింగరెడ్డి,మీసాల తీతు,ఉపేందర్, కుంచం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నివాసానికి అనుమతి.. వ్యాపారానికి ఆకృతి

**-శేరిలింగంపల్లిలో నిబంధనలు పూర్తిగా తుంగలో తొక్కిన నిర్మాణదారుడు**

**-ఏసీపీ ,టీపీఓ అండతో చెలరేగుతున్న అక్రమార్కులు**

**-కోర్టు ఆర్డర్ల పేరుతో అధికారుల కాలయాపన**

**శేరిలింగంపల్లి: మార్చ్ 30 పల్లె వెలుగు**

డీసీ.ఏసీపీ టీపీఓ ల పాత్రలపై సందేహాలు కోర్టు తీర్పును కాలరాస్తూ.. నిర్మాణదారుడికి అధికారుల పరోక్ష సహకారం కాసుల కక్కుర్తిలో ప్లానింగ్ విభాగం: రెసిడెన్షియల్ అనుమతితో యథేచ్ఛగా కమర్షియల్ దందా కాగితంపై ఒకటి చూపిస్తారు.. క్షేత్రస్థాయిలో ఇంకొకటి నిర్మిస్తున్నారు ! నివాస ప్రాంతాల్లో ప్రశాంతతను విక్రయిస్తూ, నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమార్కులు సాగిస్తున్న 'వాణిజ్య' పర్వం పట్టణాల్లో వెలుగుచూస్తోంది. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ భవనాలను నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా, స్థానిక ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నారు. చట్టం తన పని తాను చేసుకుంటుందని ప్రజలు నమ్ముతున్న వేళ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులే ఇప్పుడు వాటికి అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సీఎంసీ సర్కిల్49 పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగం వ్యవహారం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. 'కోర్టు స్టే ఉంది' అనే ఒకే కారణంతో అక్రమ నిర్మాణాలను కొనసాగనివ్వడం వెనుక అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నయి అయితే ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహారం మాత్రం పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. జి ప్లస్ రెండు 'రిసిడెన్షియల్' అనుమతులు తీసుకుని, భవనాన్ని జి ప్లస్ 5 ఆపై పెంట్ హౌస్ మరియు సెల్లార్ తో కూడిన 'కమర్షియల్' అక్రమ నిర్మాణా వ్యవహారం శేరిలింగంపల్లి పరిధిలో తీవ్ర చర్చనీయాంశమైంది. ముఖ్యంగా సీఎంసీ సర్కిల్-49 పరిధిలో ఈ అక్రమాలు బహిరంగంగా జరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం లేదా మౌన సమ్మతి ఉన్నదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు నివాసం .. నిర్మాణం వాణిజ్య భవనం. పట్టణ ప్రణాళిక నిబంధనల ప్రకారం నివాస గృహ నిర్మాణానికి మాత్రమే అనుమతులు ఇచ్చినా, ప్రాంగణంలో వాస్తవంగా కమర్షియల్ కార్యకలాపాలు సాగుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. స్టిల్ట్ + 2 ఫ్లోర్స్‌కు అనుమతి తీసుకున్న భవనాన్ని ఐదు అంతస్తుల వరకు నిర్మాణం జరుపుకుంటున్న ఉదాహరణలు బయటపడుతున్నాయి. అదనపు ఫ్లోర్లు, పార్కింగ్ నిబంధనల ఉల్లంఘనలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కోర్టు ఆర్డర్ల పేరుతో కాలయాపన కూల్చివేత చేపట్టొద్దు కరెక్టే కానీ నిర్మాణం కూడా చేపట్టొద్దుగా..ఇటీవల వెలుగులోకి వచ్చిన లోకాయుక్త ఆదేశాల ప్రకారం, రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తులు పెండింగ్‌లో






ఉన్నప్పుడు బలవంతపు చర్యలు తీసుకోరాదని సూచనలు ఉన్నాయి. అయితే, న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం కోర్టు స్టే అనేది కేవలం కూల్చివేతపై మాత్రమే వర్తిస్తుంది. అక్రమ నిర్మాణాన్ని యథేచ్ఛగా కొనసాగించడానికి అనుమతి ఇచ్చినట్టుగా ఎక్కడా పేర్కొనలేదని స్పష్టం చేస్తున్నారు. అంటే, కొత్తగా జరుగుతున్న స్లాబ్ పనులు, అదనపు అంతస్తుల నిర్మాణం వంటి చర్యలను ఆపే అధికారాలు ఉన్నప్పటికీ, వాటిని వినియోగించకుండా 'స్టే' పేరుతో కాలయాపన చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డీసీ,ఏసీపీ మరియు టీపీఓ అధికారులు పిర్యాదు దారులకు అదే ఆదేశాలను కారణంగా చూపిస్తూ, పూర్తిగా నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపైనా చర్యలు నిలిపివేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. "కోర్టు ఆర్డర్ ఉంది" అనే మాటతోనే అధికార యంత్రాంగం బాధ్యత నుంచి తప్పించుకుంటుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. డీసీ.ఏసీపీ.టీపీఓల పాత్రలపై సందేహాలు. ఈ మొత్తం వ్యవహారంలో డీసీ,ఏసీపీ మరియు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టీపీఓ ) పాత్రలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణం ప్రారంభ దశలోనే ఆపాల్సిన పనులు, చివరి దశకు చేరుకునే వరకు ఎలా కొనసాగాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఫీల్డ్ సిబ్బంది నివేదికలు ఉన్నప్పటికీ, వాటిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక 'అండదండలు' ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం, ప్రతి అంతస్తుకు, ప్రతి మార్పుకు భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారుతున్నాయన్న అనుమానాలు ఉన్నాయి. "డబ్బులు ఉంటే ఏ నిబంధనలైనా మలచుకోవచ్చు" అన్న భావన నిర్మాణదారుల్లో పెరుగుతోందని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ ఇబ్బందులు, భద్రతా లోపాలు పెరుగుతున్నాయని . అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బయటపడే మార్గాలు లేకపోవడం వల్ల ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిర్మాణంపై ఫిర్యాదు చేయడానికి వెళ్లిన స్థానికులకు సర్కిల్ 49 డీసీ ,ఏసీపీ,టీపీఓ (టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ) నుంచి ఆశ్చర్యకరమైన సమాధానాలు వస్తున్నాయి. "రెగ్యులరైజేషన్‌లో ఉంద కోర్టు స్టే ఇచ్చింద మేము కూల్చలేం" అంటూ అధికారులు చేతులెత్తేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. కానీ అదే ఆర్డర్లో ఎక్కడ కూడా నిర్మాణం కొనసాగించవచ్చు అని లేదు అని ప్రశ్నిస్తే సదరు డీసీ ఇప్పటికే నేను దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్నాను అంటూ తప్పించుకుంటున్నారని అదే ఏసీపీ ని ప్రశ్నిస్తే నాకు పైనుండి ఆర్డర్స్ లేదు అంటూ దాటవేస్తున్నారని ఇక టీపీఓ అధికారి అయితే ఏకంగా ఆర్డర్ను రద్దు చేయించండి అప్పుడు మేము చర్యలు సుకుంటామంటూ అంటున్నారని తాను ఒక అధికారిగా చేయాల్సిన పనులను పిర్యాధుదారులను చెయ్యమనటం ఎంతవరకు సబబు అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సర్కిల్ 49 పరిధిలో ఈ ఒక్క అక్రమ నిర్మాణం పైనే ఈ విధంగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటే సర్కిల్లో ఇంకా ఇలాంటి ఎన్ని అక్రమ నిర్మాణాలు ఉన్నాయో అని స్థానికులు మండి పడుతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఈ అక్రమ నిర్మాణం పూర్తి కావడానికి సహకరిస్తున్న బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఫిర్యాదులు వస్తున్న ఢ ఆదేశాలు ఉన్న ఢ కానీ అమలు. జోనల్ కమిషనర్ స్థాయిలో ఆదేశాలు వెలువడినా, క్షేత్రస్థాయిలో అమలు జరగకపోవడం అధికార వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తోందని . అక్రమ నిర్మాణాలు మాత్రం ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులపై స్పందించిన జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌కు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అయితే, ఆ ఆదేశాలు అమలులోకి రావాల్సిన కీలక సమయంలోనే డిప్యూటీ కమిషనర్ దీర్ఘకాలిక సెలవులపై వెళ్లిపోవడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. స్థానిక ప్రజల డిమాండ్ ఈ వ్యవహారంలో అధికారుల మధ్య సమన్వయం లోపం ఉందా? లేదా ఉద్దేశపూర్వకంగా కాలయాపన జరుగుతోందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఏసీపీ, టీపీఓ, డిప్యూటీ కమిషనర్ స్థాయిలో చర్యలు లేకపోవడం వెనుక గల కారణాలపై పూర్తి స్థాయి విచారణ అవసరమని ప్రజలు కోరుతు అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయడమే కాకుండా, బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. "చట్టం అందరికీ సమానం" అన్న నమ్మకాన్ని నిలబెట్టాలంటే, ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేస్తున్నారు.

# ఒక్కరి నిర్లక్ష్యం కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది

**..ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో మృతి**

**మెదక్ జిల్లా ప్రతినిధి మార్చ్ 30 పల్లె వెలుగు**

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లా మోనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఎస్ అగర్వాల్ కంపెనీలో "ఆ రైవ్ ఆలైవ్"కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా మాత్రమే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు ఎక్కువగా గురవుతున్నారని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణాలు అధికంగా నమోదవుతున్నాయని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని స్పష్టం చేశారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, ఒక్కరి నిర్లక్ష్యం వల్ల కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. "ప్రమాదం ముందస్తుగా చెప్పి రాదు" అనే విషయాన్ని గుర్తుంచుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రతి మూడు నిమిషాలకు





ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశంలో రోజుకు సగటున సుమారు 450 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతుండగా, గత సంవత్సరం దేశవ్యాప్తంగా సుమారు 1.6 లక్షల మంది ప్రాణాలు కోల్పోయి, 3 లక్షల మంది గాయపడ్డారని వివరించారు. మెదక్ జిల్లాలో గత సంవత్సరం 287 మంది మృతి చెందగా, 631 మంది గాయపడ్డారని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదని, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీరు ఉందని అన్నారు. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 60 శాతం ద్విచక్ర వాహనాలకు సంబంధించినవేనని వెల్లడించారు. జిల్లాలో గత సంవత్సరం చేపట్టిన వాహన తనిఖీల ద్వారా సుమారు 69 రోడ్డు ప్రమాద మరణాలను నివారించగలిగామని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేయడం ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ద్విచక్ర వాహనదారులు రైడర్, పిలియన్ ఇద్దరూ ఐ ఎస్ ఐ ప్రమాణిత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయరాదని, ఎడమ వైపు నుంచి ఓవర్టేక్ చేయకూడదని తెలిపారు. ఇటీవల శంకరంపేట్ మండలంలో జరిగిన ఒకే బైక్ ప్రమాదంలో నలుగురు మృతి చెందిన ఘటనను ఉదాహరణగా పేర్కొంటూ, ప్రమాదాల ముందు ఎవరూ అతీతులు కారని అన్నారు.

# చేతి సంచితో ప్లాస్టిక్ నివారణ పై ఇంటింటి ప్రచారం

**చెట్ల ను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం**

**వార్డు కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్**



**సూర్యాపేట ప్రతినిధి మార్చి 30 పల్లె వెలుగు**

జిల్లా కేంద్రంలోని 17వ వార్డు చింతలచెరువు లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటుదాం ప్లాస్టిక్ నివారిద్దాం పర్యావరణంను కాపాడదాం అనే అంశంపై చేతి సంచి తో ఇంటింటి ప్రచారం నిర్వహించి వీధి ప్రజలకు ప్లాస్టిక్ నివారణ పై, మొక్కల పెంపకం పై అవగాహన కల్పించి ఇంటింటికి స్టిక్కర్ అంటించారు. ఈ సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ వార్డు కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ 17వ వార్డు చింతలచెరువు లో చేతి సంచితో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాలుష్య నివారణ, ప్లాస్టిక్ వాడొద్దని చెప్పి,పర్యావరణం పై అవగాహన కల్పించి ప్లాస్టిక్ నివారించి చేతి సంచులను వాడి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటకిరణ్,అలేఖ్య, బొలిశెట్టి మధు, మిర్యాల వెంకటేశ్వర్లు, సోమ హేమమాలిని, మిట్టపల్లి సువర్ణ లక్ష్మి, యమా రజిని, తల్లాడ రామచంద్రయ్య, సోమ సురేష్, దేవరశెట్టి నాగరాజు, మంచాల శ్యామ్, అరుణ, సురేందర్, గుండా కిరణ్, వెంకట్,సంపత్, సతీష్ బాబు మామిడి శంకర్, బైరబోయిన సైదులు,పవన్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# డిఫెన్స్ గా నిదానంతో వాహనాలు నడపాలి

**సూర్యాపేట ప్రతినిధి మార్చి:30 పల్లె వెలుగు**



ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడం ఆర్టీసీ డ్రైవర్ల విధి.. సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్ అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈరోజున సూర్యాపేట పట్టణంలో గల ఆర్టీసీ బస్టాండ్ డిపో నందు బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిఎస్పి ప్రసన్నకుమార్ హాజరై వాహన డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చాల్సిన బాధ్యత ఆర్టీసీ డ్రైవర్ల పై ఉన్నదని డిఎస్పి తెలిపారు. నిబంధన ప్రకారం వాహనాలను నడపాలని అతివేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్లాలని సూచించారు, ఆర్టీసీ సిబ్బందితో వాహనాలను జాగ్రత్తగా నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాదాల నివారించడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వాహనాలు నిదానంగా నడపాలని, పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని కోరారు, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. రోడ్డు ప్రమాదంలో ఏ ఒక్క వ్యక్తి మరణించకూడదని ఇందుకోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా వాహనాలు నడపాలని కోరారు. కార్యక్రమం నందు పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్టీసీ అధికారులు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఆర్టీసి సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అక్రమ అరెస్ట్ లు సరికాదు

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్:అనంతుల మధు**



**సూర్యాపేట ప్రతినిధి మార్చి:30 పల్లె వెలుగు**

తెలంగాణ ఉద్యమకారులకు గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ కోరుతూ ఈరోజు తెలంగాణ ఉద్యమ సంఘాలు ఈరోజు అసెంబ్లీ ముట్టడి పిలుపు ఇచ్చిన సందర్భంగా ఈరోజు నాటి తెలంగాణ విద్యార్థి నాయకులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కో -ఆర్డినేటర్ అనంతుల మధు, నాయకులు భాషిపంగు సునీల్, ఏనిగా సంతోష్ రెడ్డి, భూక్యా నాగు నాయక్ లను ఈరోజు చివ్వేంల ఎస్సై మహేష్ ముందస్తు అక్రమ అరెస్ట్ చేసి, చివ్వేంల పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా అనంతుల మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 60 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపిఎస్.**




పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల పట్టణంలోని స్థానిక బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం (30-03-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 60 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులలో కొన్ని.... 1) ఎస్ సి కార్పొరేషన్ లో ఉద్యోగం ఇప్పిస్తానని రాజు అనే వ్యక్తి నమ్మించి నా వద్ద నుండి 1,50,000 తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నాడు.నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన సురేష్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నిరుద్యోగినైన నా పేరుపైన గొల్ల నాగరాజు అని వ్యక్తి తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి బ్యాంక్ నందు ఆరు లక్షలు పర్సనల్ లోన్ తీసుకుని డబ్బులు తిరిగి చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు నాకు న్యాయం చేయండని షేక్. ఖాజా జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3)నా పొలాన్ని దౌర్జన్యంగా కబ్జా చేసి పొలానికి దారి లేకుండా చేసిన విజయ్ కుమార్ పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన చిన్నయ్య జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

# క్రికెట్ బెట్టింగ్‌పై జిల్లా ఎస్పీ హెచ్చరిక యువత, తల్లిదండ్రులకు పలు సూచనలు

**క్రికెట్ అనేది వినోదం కొరకు మాత్రమే.... బెట్టింగ్ కు ఆశపడి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దు. -జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ .**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.



ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు (ఇండియన్ ప్రీమియర్ లీగ్) జరుగుచున్న నేపథ్యంలో, నంద్యాల జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన కీలక సూచనలు చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా బెట్టింగ్ నిర్వాహకులపై, ఆన్‌లైన్ బుకీలపై ప్రత్యేక పోలీస్ బృందాలతో నిరంతర నిఘా ఉంటుంది.బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా లేదా పాల్గొన్నా అలాంటి వారిని ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో బెట్టింగ్ యాప్‌ల ఉచ్చులో పడకండి. కష్టపడకుండా వచ్చే సొమ్ము శాశ్వతం కాదు, అది మీ భవిష్యత్తును అంధకారం చేస్తుంది. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలి. స్మార్ట్ ఫోన్‌లలో వారు ఏ యాప్స్ వాడుతున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు, ఏ పనుల కోసం స్మార్ట్ ఫోన్ ఉపయోగిస్తున్నారు అనేది గమనిస్తూ ఉండాలి. "క్రికెట్ ఒక వినోదం మాత్రమే. దానిని జూదంగా మార్చి కుటుంబాలను వీధిన పడేయకండి. ఒక్క తప్పుడు అడుగు మీ బంగారు భవిష్యత్తును, తల్లిదండ్రుల కలలను చిన్నాభిన్నం చేస్తుంది." లిజిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ బెట్టింగ్ వల్ల అప్పుల పాలు కావడమే కాకుండా, సామాజికంగా గౌరవం కోల్పోవాల్సి వస్తుంది.బాల్-టు-బాల్ బెట్టింగ్, ఆకర్షణీయమైన ఆఫర్ల వెనుక పెద్ద మోసం దాగి ఉంటుంది. మీ పరిసరాల్లో ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.

# లక్ష పోస్టులతో జాబ్ కేలండర్

**వయోపరిమితి 47 ఏళ్లకు పెంచాలి**

**డివైఎఫ్ఐ రౌండ్‌టేబుల్‌లో వక్తల డిమాండ్**

**ఏప్రిల్ 20న మహాధర్నాకు పిలుపు**

అమరావతి బ్యూరో : పల్లె వెలుగు



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది జాబ్ కేలండర్ కాదని, జాబ్ లెస్ కేలండర్ అని డివైఎఫ్ఐ నిర్వహించిన రౌండ్‌టేబుల్‌లో వక్తలు విమర్శించారు. లక్ష పోస్టులతో కూడిన జాబ్ కేలండర్ విడుదల చేయాలని డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జాబ్ కేలండర్‌లో పోస్టులు పెంచాలనే డిమాండ్‌తో రౌండ్‌టేబుల్ సమావేశం విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో సోమవారం జరిగింది. ఏప్రిల్ 6న అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద ధర్నా, 20న విజయవాడలో మహాధర్నాకు పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు ప్రకటించిన జాబ్ కేలండర్ నిరుద్యోగుల్లో తీవ్ర నిరుత్సాహం కలిగించిందన్నారు.

# పేదరిక నిర్మూలనకు పీ4 కార్యక్రమం మార్గదర్శి











**ప్రజల భాగస్వామ్యంతో సమాజంలో మార్పు పీ-4పై మంత్రి విశ్వాసం. ఉద్యమంగా మారుతున్న పీ-4 కార్యక్రమం. అడ్డంకులను అధిగమించి ముందుకు సాగుతున్న పీ-4 కార్యక్రమం. జిల్లా ఇంచార్జి మంత్రి పయ్యావుల కేశవ్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పేదరికం లేని సమాజ నిర్మాణమే పీ-4 కార్యక్రమ ప్రధాన లక్ష్యమని జిల్లా ఇంచార్జి మంత్రి, ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ( పి జి ఆర్ ఎస్) హాలులో నిర్వహించిన "పీ4 వార్షికోత్సవ స్వర్ణాంధ్ర ఏ 2047" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రారంభించిన పీ4 కార్యక్రమంపై మొదట అనుమానాలు వ్యక్తమైనప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని పేర్కొన్నారు. ఏ మార్పు ప్రారంభించినా అడ్డంకులు సహజమని, వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లు తెలిపారు. పీ-4 కార్యక్రమం ప్రారంభమై సంవత్సరం పూర్తవుతున్న ఈ సందర్భంలో, ప్రజలలో సహకారం, బాధ్యతా భావం పెరిగి, సమాజంలో సానుకూల మార్పు కనిపిస్తోందన్నారు. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాకుండా, ప్రజలే ముందుండి చేపట్టే ఉద్యమంగా మారుతోందని వివరించారు. గ్రామ స్వరాజ్య భావనను గుర్తుచేసుకుంటూ, గతంలో గ్రామాలు స్వయం సమృద్ధిగా ఉండేవని, ప్రజలు కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయం ఉండేదని చెప్పారు. ఆ సహకార భావాన్ని తిరిగి తీసుకురావడమే పీ-4 కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని వెల్లడించారు. అనంతపురంలోని ఆర్డీటి ( ఆర్ డి టి) సంస్థ సేవలను ప్రస్తావిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన "ఇండియా ఫర్ ఇండియా" కార్యక్రమంలో చిన్న చిన్న విరాళాల ద్వారా కోట్ల రూపాయలు సమీకరించగలిగిన దాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. ఇది సమాజంలో ఇంకా ఉన్న మానవత్వానికి నిదర్శనమన్నారు. గత కొన్ని దశాబ్దాల్లో అభివృద్ధి జరిగినప్పటికీ, ప్రభుత్వాలపై ప్రజల్లో నమ్మకం తగ్గిందని, పీ-4 కార్యక్రమం ద్వారా కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలబడే వాతావరణం ఏర్పడుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. సహాయం చేయాలనుకునే వారు, అవసరం ఉన్నవారు ఒకే వేదికపై కలిసేలా సాంకేతిక వేదికలను మరింత బలోపేతం చేయాలని సూచనలు స్వాగతించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఒక సాధారణ పథకం కాకుండా, ఒక సంస్కృతి, ఒక ఉద్యమంగా కొనసాగాలని, ప్రతి ఒక్కరూ దీన్ని తమ సొంత కార్యక్రమంగా భావించి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమాజానికి చేసే సేవే శాశ్వతమని, మనం ఇచ్చే సహాయమే నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా పి4 కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల ఫలితంగా రూపుదిద్దుకుని, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి దోహదపడుతోందని తెలిపారు. సమాజంలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న సేవా మూర్తులను గుర్తించి, వారికి ప్రభుత్వ స్థాయిలో గౌరవం ఇవ్వడం ఆనందదాయకమని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యల పరిష్కారం, చెరువుల పునరుద్ధరణ వంటి పనులను ప్రాధాన్యంగా చేపడుతున్న అధికారుల కృషిని ఆయన అభినందించారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా బాలబాలికల వసతి గృహాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఉచిత అంబులెన్స్ సేవలను అందిస్తున్న దాతలను ప్రశంసిస్తూ, ప్రైవేట్ అంబులెన్స్ మాఫియా కారణంగా పేదలు ఇబ్బంది పడకుండా కట్టడి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో (జి జి హెచ్) ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వికలాంగులకు నెలకు సుమారు 10 ట్రై-సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తున్న దాతల సేవలను కొనియాడిన మంత్రి, పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న విద్యాసంస్థల పాత్రను ప్రశంసించారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, అదే స్ఫూర్తితో అధికారులు కూడా ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో ప్రారంభించిన 'జీరో పావర్టీ పీ4 ( జీరో ప్రావెర్టీ పి4)' కార్యక్రమం సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుందని తెలిపారు. ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలు చేయూత అందిస్తే, పేద కుటుంబాలు కూడా ఎదిగి మరికొందరికి ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. గత సంవత్సరం మార్చి 30న ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఏడాది పూర్తైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయం పొందే వారిని 'బంగారు కుటుంబాలు', సహాయం అందించే వారిని 'మార్గదర్శకులు'గా పిలుస్తున్నామని తెలిపారు. జిల్లాలో 50,038 బంగారు కుటుంబాలను గుర్తించి, వాటిలో 49,865 కుటుంబాలను ఇప్పటికే 4,805 మంది మార్గదర్శకులతో అనుసంధానం చేశామని వెల్లడించారు. ఉపాధి, వైద్య సహాయం, విద్య, చిన్న వ్యాపారాలు వంటి అవసరాలకు మార్గదర్శకులు తోడ్పాటు అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా మరియు నియోజకవర్గ స్థాయిలో విజన్ ప్లాన్ యూనిట్లు ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాల కోసం రూ. 80 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయం, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు వంటి అంశాల్లో బంగారు కుటుంబాలకు సహాయం అందుతోందని తెలిపారు. కలెక్టర్‌గా తాను 44 చెంచు కుటుంబాలను దత్తత తీసుకుని, వారికి గ్యాస్ కనెక్షన్లు, గృహావసరాలు, ఆర్ఓ ప్లాంట్లు, సిసి రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. చిన్న సహాయం కూడా ఒక కుటుంబానికి పెద్ద మార్పును తీసుకురాగలదని, మార్గదర్శకులు అందిస్తున్న సేవలు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రులు మరియు జిల్లా కలెక్టర్ సమక్షంలో, సమాజ సేవలో విశేషంగా కృషి చేసిన మార్గదర్శకులకు ప్రశంసాపత్రాలు అందజేసి, వారి సేవలను కొనియాడారు. అగ్రి గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన రంగారెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి గ్రామాల్లో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి, పేదలకు స్వచ్ఛమైన తాగునీరు అందించినందుకు ప్రశంసాపత్రం అందజేశారు. టేకూరు నాగేశ్వరరావు 'బంగారు కుటుంబం' కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించినందుకు సన్మానం చేశారు. గోపిరెడ్డి ప్రతాప్ రెడ్డికి వివిధ సంస్థలకు సహకరించి, బంగారు కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడినందుకు ప్రశంసాపత్రం అందించారు. మాయలూరు రవీంద్రనాథ్ రెడ్డికి కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలకు విశేషంగా సహకరించినందుకు గాను సత్కరించారు. సయ్యద్ జాకీవుల్లా బాషాకు మెడికల్ క్యాంపుల ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించినందుకు ప్రశంసాపత్రం అందజేశారు. వేణుగోపాల్‌కు కమ్యూనిటీ అభివృద్ధికి, అవసరమైన వారికి సహాయం అందించినందుకు గాను సన్మానం చేశారు. ఈ సందర్భంగా సేవ చేసిన ప్రతి ఒక్కరూ సన్మానానికి అర్హులేనని మంత్రులు, కలెక్టర్ పేర్కొంటూ, సమాజ సేవలో ముందుండే వారికి అభినందనలు తెలిపారు.

# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా పసుపు వర్ణ ఆక్టివిటీ







పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాల నందు పసుపు కలర్ ఆక్టివిటీని పాఠశాల చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆసక్తికరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు పసుపు వర్ణము దుస్తులు ధరించి పసుపు కలర్ వస్తువులు మరియు ఆహార పదార్థాలతో ఎంతో ఉత్సాహంగా పసుపువర్ణ ఆక్టివిటీని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ పసుపు వర్ణం శుభానికి సూచన అని తాజాదనానికి సంతోషానికి పాజిటివిటీగా,క్లారిటీగా శక్తివంతంగా, ఉత్సాహవంతంగా, నీతికి, నిజాయితీకి సూచకమని తెలిపారు. ఈ కలర్ ఆహార పదార్థాలు పిల్లలను ఎంతో ఆకర్షించడం ,చిన్నపిల్లల పడక గదిలో కూడా పిల్లలకి పాజిటివ్ తరంగాలను పడేలా పసుపు రంగు కలర్ గోడలకు పూస్తారు. ఇంత విశిష్టత కలిగిన పసుపు వర్ణం రోజున జరుపుకోవడం ఎంతో ఆనందకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ మాధవీలత విద్యార్థినీ,విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు గరుడ సేవతో స్వామివారి ఉత్సవాలు ప్రారంభం





**కోర్కెలు తీర్చే కోన వెంకన్న**

**శ్రీదేవి, భూదేవి సమేత కోన వేంకటేశ్వరస్వామి**

**సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 31**

సి బెళగల్: మండలం పరిధిలోని క్రిష్ణదొడ్డి గ్రామం లో కొండపై కొలువైన కోన వేంకటేశ్వరుడు కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు. నేటి(మంగళవారం) నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.తొలి రోజు గరుడ సేవతో ఉత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఐదురోజులపాటు.వివిధసేవలునిర్వహించనున్నారు. ఆలయ చరిత్ర కోన వేంకటేశ్వరుని కొండపై ప్రతిష్టించడంలో ఒక కథ ప్రచారంలో ఉంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన కొందరు కోడుమూరు మండలంలోని కొండ రాయుని కొండపై ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని అపహరించి సంచిలో తీసుకెళ్తుండగా చీకటి పడడంతో స్థానిక కొండపై విశ్రమించారు.తెల్లవారిన తరువాత విగ్రహాన్ని తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా విగ్రహంబరువు పెరిగి ఎంతకీ రాకపోవడం తో స్వామివారిని అక్కడే ఉంచి వెళ్లారు. అక్కడికి వచ్చిన గొర్రెల కాపర్లు సంచిలో స్వామిని గుర్తించి స్థానికంగా ప్రతిష్టించి గుడి నిర్మించి పూజలు చేయడం ప్రారంభించారని కథ ప్రచారంలో ఉంది ఐదు రోజుల పాటు ఉత్సవాలు స్వస్తిశ్రీ పరాబవనామ సంవత్సర చైత్ర మాసము శుద్ధ త్రయోదశి మంగళవారం సాయంత్రం స్వామి వారికి గరుడోత్సవం,01 -4 2026 వ తేదీ బుధవారం రాత్రి 11 గంటల 9 నిమిషాలకు కల్యాణోత్సవం, అదే రోజు స్వామివారి ప్రభోత్సవం జరుగును 2వ తేదీ రథోత్సవం (తేరు ) అదే రోజు రాత్రి పంచమంకముల నాటకము బాల బాలికలచే చెక్కభజన కార్యక్రమము నిర్వహిస్తారు మూడవ తారీకు శుక్రవారం పారువేట నాలుగో తారీఖు శనివారం వసంతోత్సవం నిర్వహించనున్నారు.5 వ తేదీ పాల పండ్ల ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఎద్దుల బల ప్రదర్శనలో పాల్గొని గెలుపొందిన వాటికి బహుమతులు అందజేయనున్నారు మొదటి బహుమతి 40వేల రూపాయలు రెండవ బహుమతి 30 వేల రూపాయలు మూడవ బహుమతి 20వేల రూపాయలు నాలుగో బహుమతి 5000 రూపాయలు ఐదవ బహుమతి 6000 రూపాయలు ఆరవ బహుమతిగా 5000 రూపాయలు అందజేయనున్నట్లు కమిటీ పెద్దలు తెలిపారు. స్వామివారి ఆలయానికి మండలంలోని సి.బెళగల్, బురాన్ దొడ్డి, గొల్లలదొడ్డి,పోలకల్,కంబదహాల్,సంగాల, ఇనగండ్లతో పాటు కోడుమూరు,గోనెగండ్ల, ఎమ్మిగనూర్,గూడూరు గోనెగండ్ల మండలాలకు చెందిన భక్తులు పెద్ద సం ఖ్యలో వచ్చి దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు అన్నదాన కార్యక్రమం ఉత్సవాలు జరిగే రోజుల్లో భక్తులకు ఆలయ నిర్వాహకులు,దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# పేదరిక నిర్మూలనకు 'పీ4' పునాది : కమిషనర్ పి.విశ్వనాథ్









**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్ (పీ4) కార్యక్రమం పేదరిక నిర్మూలనకు బలమైన పునాదిగా నిలుస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీ4 పథక తొలి వార్షికోత్సవాన్ని నిర్వహించారు.మార్గదర్శకులు క్రిష్ణకిషోర్, షా ఫహద్ సయ్యద్, సోమిశెట్టి శ్రీకాంత్, కే.శేషగిరి శెట్టిలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పలువురు బంగారు కుటుంబాలు తమకు కలిగిన లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పీ4 కార్యక్రమం ద్వారా ప్రభుత్వంతో పాటు ప్రజలు, ప్రైవేట్ సంస్థలు కలిసి పని చేయడం వల్ల సమాజంలో స్థిరమైన మార్పులు తీసుకురావచ్చన్నారు. పేద కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటానికి ఈ విధానాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, ఉన్నత స్థానాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఇతరత్రా వర్గాల ప్రజలు మార్గదర్శకులుగా నమోదు చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

# ప్రమాద రహిత కర్నూలే లక్ష్యం: ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం - ప్రాణాలు కాపాడుకుందాం







**-ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్**

**-జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో ప్రత్యేక కౌన్సిలింగ్**

**-వీడియోల ద్వారా డ్రైవర్లకు విడమర్చి చెప్పిన పోలీసులు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రహదారి నిబంధనలు పాటించడం అంటే మన ప్రాణాలను మనం కాపాడుకోవడమేనని, ఆటో డ్రైవర్లు అత్యంత బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి ప్రమాద రహిత సమాజానికి సహకరించాలని కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో సోమవారం నగరంలోని సి. క్యాంప్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మరియు పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో ఆటో డ్రైవర్లకు భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అప్రమత్తతే అడుగుజాడ..ఈ సందర్భంగా సుమారు 150 మంది ఆటో డ్రైవర్లకు సీఐ మన్సురుద్దీన్ ట్రాఫిక్ నియమాలపై దిశానిర్దేశం చేశారు. వాహనం నడిపే సమయంలో ఉండవలసిన డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించడం వల్ల జరిగే నష్టాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వీడియోల ద్వారా ప్రమాదాలు ఎలా జరుగుతాయో, వాటిని ఎలా నివారించవచ్చో డ్రైవర్లకు ప్రాక్టికల్‌గా చూపించారు. పెండింగ్ చలాన్లు చెల్లించండి..నిబంధనలు ఉల్లంఘించిన వారికి జారీ చేసిన పెండింగ్ చలాన్లను వెంటనే చెల్లించాలని, చట్టానికి సహకరించాలని సీఐ సూచించారు. అతివేగం, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల డ్రైవర్ల కుటుంబాలే కాకుండా ఎదుటివారి కుటుంబాలు కూడా వీధిన పడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఆటో డ్రైవర్ ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా వ్యవహరించాలని, పోలీసుల తనిఖీలకు సహకరించాలని కోరారు. విశేష స్పందన.. పోలీసులు నిర్వహించిన ఈ కౌన్సిలింగ్ కార్యక్రమానికి ఆటో డ్రైవర్ల నుండి విశేష స్పందన లభించింది. రోడ్డు భద్రతపై తమకున్న సందేహాలను డ్రైవర్లు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## వేలంపాట ద్వారా గడివేముల గ్రామపంచాయతీకి పెరిగిన ఆదాయం



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**



నంద్యాల జిల్లా గడివేముల మండలం గ్రామపంచాయతీ సంబంధించిన సంత మార్కెట్ మరియు బస్టాండ్ గేటు, రూమ్స్ ఖాళీ స్థలాలకు సోమవారం నాడు డి ఎల్ పి ఓ శివారెడ్డి , ఈ ఓ ఆర్ డి .మహేదర్ రెడ్డి, మరియు గ్రామ సర్పంచ్ రవణమ్మ ఆధ్వర్యంలో 2025 26 సంవత్సరానికి దాదాపు(365,434 )మూడు లక్షల 65 వేల 434 ఆదాయం చేయకుంది. సంతమార్కెట్ కి సంబంధించి 4 03000 నాలుగు లక్షల మూడు వేల రూపాయలు, మరియు బస్టాండ్ గేటు సంబంధించి రెండు లక్షల 275000 వేలకు హోటల్ మా భాష వేలంపాట ద్వారా దక్కించుకోవడం జరిగింది, బస్టాండ్లో గ్రామపంచాయతీ సంబంధించిన మొదటి రూము ఇజంతుల్లా 95 000 వేల రూపాయలకు వేలం పాట ద్వారా తగ్గించుకున్నారు, రెండవ రూము 79000 వేలకు వెంకటేశ్వర్లు మరియు మూడో రూమునకు 75000 వేల రూపాయల ద్వారా వెంకటేశ్వర్లు వేలంపాటి ద్వారా దక్కించుకున్నాడు. నాలుగో రూము మంగలి ఎల్ల రాముడు 25000 వేల రూపాయలకు, గడివేముల గ్రామపంచాయతీ సంబంధించిన ఖాళీ స్థలము డాక్టర్ కృష్ణయ్య31000 వేలం పాట ద్వారా మీరు దక్కించుకోవడం జరిగింది ,దీనికాల పరిమితి కేవలం ఒక సంవత్సరం మాత్రమే, వేలంపాటి ద్వార దక్కించుకున్న సభ్యులు పది రోజుల లోపల మొత్తం చెల్లించాలని గ్రామపంచాయతీ అధికారులు ఎదుట తీర్మానం చేసి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ అంకన్న , గ్రామ సచివాలయ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కె సింగవరం లో హత్యకు గురైన కుటుంబాన్ని పరామర్శించిన. ఎమ్మెల్యే. కేడీసీసీ





**సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 30**

సి బెలగల్ మండలంలోని కే సింగవరంలో హత్యకి గురైన కుటుంబాన్ని పరామర్శించిన కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఈ సందర్భంగా వారు మల్లికార్జున కుటుంబాన్ని పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకుని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ దారుణ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. కుటుంబానికి న్యాయం జరిగేలా అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ ఘటన కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ,పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.స్థానిక నాయకులు,కార్యకర్తలు కూడా ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'ఉపాధి'పై 10 నుంచి పాదయాత్ర : సిపిఐ

**అమరావతి బ్యూరో : పల్లెవెలుగు మార్చి 30**



ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన ఏప్రిల్ 10 నుంచి అనంతపురం నుంచి బండ్లపల్లి వరకు మూడు రోజుల పాదయాత్ర నిర్వహించనున్నట్లు ప్రకటించారు. విజయవాడ దాసరి భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. గతంలో ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు హక్కుగా అమలులో ఉండేదని, ప్రస్తుతం దాన్ని కేవలం పథకంగా మార్చడం ద్వారా కూలీల హక్కులు బలహీనపరిచారని విమర్శించారు. కేంద్రం నిధుల వాటాను తగ్గించడం వల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం పెరిగి, పథకం అమలులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి అమరావతి, పోలవరం చుట్టూ మాత్రమే కేంద్రీకృతమైందని విమర్శించారు.

## శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ దేవస్థానం నందు హుండీ లెక్కింపు

**దేవస్థానం ఆవరణలో గల షాపులు బహిరంగ వేలం**





**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మార్చి 30):--**

నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం (ఆర్.ఎస్) రంగాపురం గ్రామ శివారులో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానము నందు హుండి లెక్కింపు నిర్వహించబడును. దేవస్థానం ఆవరణంలోనే హక్కు భుక్తములో గల షాపులు బహిరంగ వేలం మంగళవారం నాడు రెండు గంటలకు నిర్వహించబడునని సప్లైయర్ షాపు, శ్రీ స్వామి అమ్మ వార్లకు భక్తులు సమర్పించిన మిశ్రమ బియ్యం బేడలు, దేవా దేవస్థాన ప్రాంగణం నందు భక్తులకు ఫోటోలు, గ్రైండర్ షాపు, శాశ్విత బొమ్మల అంగడి హక్కు, షాప్ నెంబర్ 1,షాప్ నెంబర్ 3, తదితర షాపులకు వేల నిర్వహించబడునని ఆసక్తి గలవారు షరతులకు లోబడి వేలంపాటలో పాల్గొన్న వలెనని దేవస్థానం వారు ప్రకటనలో తెలిపారు.

## నాయకత్వమే ఆకర్షణకోట్ల ప్రభావంతో భారీగా టీడీపీలో చేరికలు బేతంచర్లలో రాజకీయ సంచలనం





**బేతంచర్ల పల్లె వెలుగు( మార్చి 30):**

బేతంచర్ల పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మీ ఆధ్వర్యంలో ఈరోజు బేతంచర్ల పట్టణంలోని సుబ్బారెడ్డి నగర్ కు చెందిన శ్రీరాములు, సులోచన ,వరాలు, లక్ష్మీదేవి, మంగమ్మ తదితరులతో కలిసి సుమారు 100 కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డోన్ శాసనసభ్యులు గౌరవనీయులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కొత్తగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి హర్షపూర్వకంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై విశ్వాసంతోనే ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## సంగారెడ్డి సబ్-డివిజినల్ పోలీసు కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**సంగారెడ్డి , 30, మార్చ్ పల్లె వెలుగు**

సోమవారం సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ పక్కన నూతన సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం సిబ్బంది కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉండటంతో పాటు ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని, ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అవుతాయని అన్నారు.పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, డీసీఆర్బీ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, అనిల్, సబ్- డివిజినల్ పోలీసు అధికారులు, డిఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గోనె సంచుల కొరత లేకుండా చర్యలు

**ప్రతి గింజ కొనుగోలు చేస్తాం : మంత్రి మనోహర్**

**కోవూరు : మార్చి 30 పల్లె వెలుగు**

నెల్లూరు జిల్లాలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. తొలుత నెల్లూరు జిల్లా కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో కళ్లాల్లో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని మంత్రి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు గోనె సంచుల కొరత, ధాన్యం మిల్లులకు తరలించేందుకు లారీల కొరత వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి ఇకపై గోనె సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని, లారీలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# చట్టపరంగా విచారణ జరిపి న్యాయం చేస్తాం : కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 98 ఫిర్యాదులు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 98 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ... 1) హైదరాబాద్ లో ఈదర వెంకట రమేష్ డైరెక్షన్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామర్ గా పనిచేస్తున్నాడు, నేను శేఖర్ డాన్స్ మాస్టర్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నపుడు పరిచయం అయ్యాడు . పలు టీవీ లలో డైరెక్షన్ డిపార్ట్మెంట్ లలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.11 లక్షల 13 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, వెంకటరమణ కాలనీకి చెందిన లోకేష్ ఫిర్యాదు చేశారు. 2) ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులలో ఒక అటెండర్ పోస్టు ఖాళీ గా ఉందని, ఆ ఒక్క ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి గవర్నమెంట్ పాలిటెక్నిక్ లో పనిచేసే ఒక అడ్మినిస్ట్రేషన్ అధికారి రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, గౌలీగేరి కి చెందిన అర్జున్ ఫిర్యాదు చేశారు. 3) ప్రభుత్వ పాఠశాలలలో విద్యాంజలి పథకం కింద కాంట్రాక్టు బేసిక్ ప్రకారము కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగశీ ఇప్పిస్తానని చెప్పి గూడూరుకు చెందిన కరుణాకర్ రూ.3 లక్షలు తీసుకొని ఒక నెలలో జాయినింగ్ లెటర్ వస్తుందని చెప్పి మోసం చేశాడని కర్నూలు, ముజఫర్ నగర్ కు చెందిన శివకుమార్ ఫిర్యాదు చేశారు. 4) కర్నూలు ఆగ్రో స్కై కంపెనీకి చెందిన ఒక వ్యక్తి రూ. 5 లక్షల 95 వేలకు అగ్రికల్చర్ స్ప్రేయింగ్ డ్రోన్ ఇప్పిస్తామని , ఉపాధి , శిక్షణ కూడా ఇప్పిస్తామని, నెలకు లక్ష దాకా ఆదాయం వస్తుందని మోసపూరిత మాటలు చెప్పి ఫేక్ డ్రోన్ ప్రోడక్ట్ ఇచ్చి మోసం చేశాడని కర్నూలు, రేమట చెందిన కు ప్రభాకర్ శెట్టి ఫిర్యాదు చేశారు. 5) మిర్చి పంటను కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా మోసాలకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని కల్లూరు మండలం కు చెందిన హుస్సేన్ ఫిర్యాదు చేశారు. 6) నాకు ఇద్దరు కుమారులు ఉన్నారు, నా భర్త గుండెపోటుతో చనిపోతే వచ్చిన (ఇన్సూరెన్స్) భీమా డబ్బులు ఇవ్వకుండా నా మరిది , అత్త కలిసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయంచేయాలని ఆలూరుకు చెందిన సుగుణ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివ శంకర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన కోసమే పీ4 స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం.. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ







**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 30 పల్లె వెలుగు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం మొదటి వార్షికోత్సవ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు.పి4 కార్యక్రమం ద్వారా నిరుపేద కుటుంబాలకు వారికి ఆర్థిక సాయం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ముందు తీసుకెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు అందులో భాగంగా ఆళ్లగడ్డ నియోజవర్గంలో మొత్తం 936 మంది మార్గదర్శిలు 9133 మంది బంగారు కుటుంబాలను ఎంచుకోవడం జరిగిందని వారికి మార్గదర్శి బంగారు కుటుంబాలను అందించి సేవలను గుర్తించి ఆళ్లగడ్డ నియోజకవర్గం నుంచి ముగ్గురిని ఎంచుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌లో భాగంగా ' పి 4' (పబ్లిక్,ప్రైవేట్,పీపుల్ పార్ట్నర్షిప్)అనేది అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం. 2047 నాటికి రాష్ట్రంలో జీరో పావర్టీ (పేదరికం లేని సమాజం) సాధించడం దీని ముఖ్య ఉద్దేశం.ఇది ప్రభుత్వం,ప్రైవేటు సంస్థలు మరియు ప్రజల భాగస్వామ్యంతో అత్యంత పేద కుటుంబాలను ఆదుకునేలా రూపొందించబడింది.రాష్ట్రంలోని అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి ఆర్థిక స్వావలంబన కల్పించి పేదరికం నుండి బయటపడేయడం.10% సంపన్న కుటుంబాలు,కార్పొరేట్ సంస్థలు లేదా దాతలు పేద కుటుంబాలను దత్తత తీసుకుని 'మార్గదర్శకులు'గా వ్యవహరిస్తారు. గ్రామ సచివాలయాలు,మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పి 4 సొసైటీలు ఏర్పాటు చేసి పేదరిక నిర్మూలన పర్యవేక్షిస్తారు. ఇప్పటికే వేలాది మంది 'మార్గదర్శకులు' రిజిస్టర్ చేసుకుని,పేద కుటుంబాలను దత్తత తీసుకునే ప్రక్రియ కొనసాగుతోందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబాలకు అందించిన సేవలను గుర్తించి నియోజకవర్గ నుండి ముగ్గురు ఎన్నుకోవడం జరిగిందని ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన హుస్సేన్ భాష మరియు మహేశ్వర్ రెడ్డిలకు ప్రశంసా ప్రశంసా లను అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్ బేగం, ఎమ్మార్వోజ్యోతి రత్నకుమారి, ఇతర మండల ఎమ్మార్వోలు ఎంపీడీవోలు అన్ని శాఖల అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేశా: కడారి బిక్షం

**సూర్యాపేట మార్చి 30 పల్లె వెలుగు**

చేనేత కార్మికుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేశానని చేనేత సహకార సంఘం అధ్యక్షులు, పర్సనల్ ఇన్చార్జి కడారి బిక్షం అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చేనేత సహకార సంఘం భవనం నందు సర్వసభ్య సమావేశంలో కడారి బిక్షం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత సంఘాల ఎన్నికలు నిర్వహించాలని జీవో ని విడుదల చేసినట్టు తెలియజేశారు. 2018 వరకు మా పదవి కాలం ముగించిందని .ఎన్నికల నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో మా కమిటీని కొనసాగించారని తెలిపారు. జియో ట్యాగ్ లేనివారికి జియో ట్యాగ్ , త్రిఫ్ట్ స్కీం చెక్కులు, చేనేత భరోసా ,చేనేత బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మన సహకార సంఘం రాష్ట్రంలో గుర్తింపు వచ్చే విధంగా పనిచేశామని వెల్లడించారు. 2013న సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక కావడం జరిగిందని అప్పటినుండి మాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు గిరీష్ కుమార్, మిట్ట కోల సతీష్ కుమార్, డాక్టర్ పోశం శ్రీరాములు సహకార సంఘం



ఉపాధ్యక్షురాలు గంజి లక్ష్మమ్మ ,కోశాధికారి బాల్నే మల్లయ్య, డైరెక్టర్ గంజి సత్యవతి, ఏలే సత్యనారాయణ, ముశం హరి, శ్రీరాముల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీని ఆప్కోలో విలీనం అసలు జరగదు

**వైసీపీ, మాజీ ఎంపీ బుట్టా రేణుక సొసైటీపై విష ప్రచారం చేస్తున్నారు. చేనేత కళాకారులు ఎవరూ నమ్మవద్దు**

**వస్త్రాల బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి కేవలం మార్కెటింగ్ విలీనం సొసైటీ ఆస్తులకు ఎటువంటి సంబంధం లేదు**

**చేనేత కళాకారులు బీవీ కుటుంబానికి గుండెకాయ**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 30**

పద్మశ్రీ మాచాని సోమప్ప స్థాపించిన వైడబ్ల్యుసిఎస్ ఎమ్మిగనూరు వీవర్స్ కో ఆపరేటివ్)సొసైటీని ఆప్కోలో విలీనం చేస్తున్నారన్నది కేవలం తప్పుడు ప్రచారం అని ఆప్కోలో సొసైటీ విలీనం అసలు జరగదని, కేవలం బ్రాండ్ మార్కెటింగ్ విలీనం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. సొసైటీని, చేనేత కళాకారులను ప్రభుత్వం మంచి చేయాలని చూస్తుంటే వైసీపీ సొసైటీపై విష ప్రచారం మొదలుపెట్టిందని మండిపడ్డారు. సొసైటీని అపోలో విలీనం చేస్తున్నారన్న ఆ పదం అసలే లేదని స్పష్టం చేశారు. చేనేత కళాకారులు తయారుచేసిన వస్త్రాల బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి మార్కెటింగ్ కోసమే విలీనం అని ఇది గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. దీన్ని మాజీ ఎంపీ బుట్టా రేణుకతో పాటు మరో కొంతమంది జతకట్టి సొసైటీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం సొసైటీలో చేనేత కళాకారులు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. బీవీ కుటుంబానికి చేనేతలు గుండెకాయ లాంటివారిని, వారికి చేతినిండా పని మంచి చేయడమే తమ లక్ష్యం అన్నారు. సొసైటీలో వేల సంఖ్యలో ఉన్న సభ్యులు కేవలం 250 మంది ఉన్నారని, సొసైటీ థ్రిఫ్ట్ ఫండ్ వారికి మాత్రం ఇస్తుందని మిగతా వారిని ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. 2014-19 లో సొసైటీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా త్రిబుల్ ఆర్ కింద 5 కోట్లు ఇచ్చిందని, భూమి వినియోగం కింద డబ్బులు డైవర్ట్ చేశారని తెలిపారు. చేనేత కళాకారులకు నేటి వరకు స్థలాల పొజిషన్ కూడా చూపించలేని స్థితిలో ఉన్నారన్నారు. తనపై, కూటమి ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్నారని ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు ఎవరు నమ్మరన్నారు. సొసైటీ ఆస్తులకు అప్పులకు మార్కెటింగ్ విలీనంకు అసలు సంబంధం లేదని, వైడబ్ల్యుసిఎస్ సొసైటీ పేరే యధావిధిగా కొనసాగుతుందని చేనేతలందరూ గమనించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం సొసైటీలో పవర్ లూమ్స్, గద్వాల బ్రాండ్ పేరును వాడుతున్నారని, పద్మశ్రీ మాచాని సోమప్ప బ్రాండ్ ను దెబ్బతీస్తుంది ఎవరని ప్రశ్నించారు. సొసైటీలో శాశ్వత మెంబర్షిప్ అసలు ఇవ్వడం లేదని, రానున్న రోజుల్లో సభ్యుల మెంబర్షిప్ పెంచుతామని తెలిపారు. చేనేతల కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం మార్కెటింగ్ విలినమని, దీనిపై తప్పుడు సంకేతాలు ప్రజలు తీసుకెళ్తున్నారని అటువంటి తప్పుడు ప్రచారాలు అసలు నమ్మవద్దని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కోరారు. మగ్గం నేసే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని తెలిపారు. ఇదంతా ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# టిడిపి పార్టీ 44వ ఆవిష్కరణ దినోత్సవం

**టిడిపి సీనియర్ నాయకులు సన్మాన చేసిన గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న**





**నందవరం పల్లె వెలుగు మార్చి 30**

నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్రెడ్డి ఆదేశాలు మేరకు అలాగే కనక వీడు టిడిపి అధ్యక్షుడు డబ్బా ఈరన్న ఆధ్వర్యంలో టిడిపి పార్టీ 44వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా టిడిపి పార్టీకి 44 సంవత్సరాల నుంచి కార్యకర్తలు సీనియర్ నాయకులు కృషి చేయడం జరిగినది టిడిపి పార్టీ నందు ఒడిదుడుకులు తట్టుకుంటూ స్టేషన్లో అయితేనేమి ప్రజల్లో పార్టీ తరపున ఎన్నో సేవలు చేయడం జరిగినది టిడిపి పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ ప్రజల పార్టీ ప్రజాస్వామ్య పార్టీ పేదల పార్టీ అందువలన వాళ్ళని పార్టీ గుర్తించి పూలమాలతో సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో చాకలి హనుమన్న ఈడిగ దేవేంద్రప్ప ప్రసంగి పెద్ద రామలింగప్ప తిమ్మప్ప వీళ్ళందరికీ టిడిపి పార్టీ నందు సన్మానం చేయడం జరిగినది అందువలన రాబోయే రోజుల్లో కనక వీడు గ్రామంలో టిడిపి పార్టీ జెండాను రెపరెపలాడాలని కనక వీడు కార్యకర్తలు నాయకులు పార్టీని బలోపేతం చేయాలని వారు తెలిపారు.

# సెల్ ఫోన్ పోగొట్టుకుంటే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయండి

**సంగారెడ్డి జిల్లా మార్చి-30, పల్లె వెలుగు**

సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "మొబైల్ రికవరీ మేళా"లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సెల్ ఫోన్ బాధితులకు రికవరీ చేసిన మొబైల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ కోసం గత నెల రోజులుగా జిల్లా ఐటీ సెల్, సైబర్ సెల్, ఎస్-న్యాబ్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక దృష్టి సారించి మన రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 219 సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. వాటిని ఈ రోజు "మొబైల్ రికవరీ మేళా" ద్వారా బాధితులకు అందజేస్తున్నామన్నారు. ఈ రోజుల్లో మొబైల్ ఫోన్ లేకుండా చిన్న లావాదేవీ కూడా జరగని పరిస్థితి, బ్యాంక్ ఖాతాలు, పాస్‌వర్డ్లు వంటి రహస్య సమాచారాన్ని మొబైల్‌లో భద్రపరుస్తున్నారని, ఈ నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు మొబైల్ ఫోన్లను దొంగిలించి, వీక్ పాస్‌వర్డ్స్‌ను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు




దోచుకుంటున్నారని అన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం ఫోన్ మాత్రమే కాకుండా వ్యక్తిగత సమాచారంతో పాటు, డబ్బులు కూడా కోల్పోతున్నారని తెలిపారు. సెల్ ఫోన్ దొంగతనాలను నివారించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ ద్వారా 17 మే 2023న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు లభిస్తున్నాయని ఎస్పీ తెలిపారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో మొబైలు బ్లాక్ చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు, దొంగిలించిన ఫోన్లను, మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని, దొంగిలించబడిన ఫోన్ అని తెలియక, కొనుగోలు చేసిన అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారు అన్నారు. ఏ షాప్ యజమానులైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ స్పెషల్ టీమ్స్ ఇంచార్జ్ సదా నాగారాజు ఇన్స్పెక్టర్ ఐటి సెల్, సైబర్ సెల్ సిబ్బంది భవానీ, ఇర్ఫాన్ అలీ, హరి కృష్ణ, స్నేహిత, రాజలింగం, సంతోష్, మమత, రవి, సంజీవ్, ఉదయ్, అన్నపూర్ణ, భారతి, విజయ్ తదితర ఐటి సెల్ సిబ్బంది కీలకంగా వ్యవహరించారని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# డిజిటల్ లైబ్రరీల ఏర్పాటులో నిర్లక్ష్యం

**కాకినాడ ప్రతినిధి, పల్లె వెలుగు మార్చి 30**



జిల్లాలో డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలు నిధులు లేక ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో వీటిని ప్రారంభించి చేతులు దులుపుకున్నారు. అయితే పూర్తిస్థాయిలో నిధులను విడుదల చేయకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. ఆ తర్వాత ప్రభుత్వం కూడా వాటి ఊసెత్తలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతున్నా ఈ గ్రంథాలయాల నిర్మాణాల విషయంలో కనీసంగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత సర్కారు ప్రచార ఆర్భాటం కోసం వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పి నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం చేసింది. నాలుగేళ్ళ క్రితండ..గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు సాంకేతికతతో కూడిన సేవలందించేందుకు గత వైసిపి ప్రభుత్వం నాలుగున్నరేళ్ల క్రితం 2021 ఆగస్టులో 'వైఎస్ఆర్ విలేజ్ డిజిటల్ గ్రంథాలయాలు' పేరుతో వీటిని ఏర్పాటు చేశారు. 2022 ఉగాది నాటికి మొదటి విడత, అదే ఏడాది డిసంబర్ నాటికి రెండో విడత, 2023 జూన్ నాటికి మూడో విడతలో మొత్తం పూర్తి చేయాలని భావించారు. ఒక్కో గ్రంథాలయానికి రూ.30 లక్షలు నిధులను కేటాయించారు. భవన నిర్మాణానికి రూ.16 లక్షలు, మిగిలిన నిధులతో కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు, ఇంటర్ నెట్, కుర్చీలు, ఫ్యాన్లు, పుస్తకాలు, పోటీ పత్రికలు, దినపత్రికలు, కంప్యూటర్లు స్కానర్లు ఏర్పాటు చేయనున్నారు. ఎకరా స్థలంలో ప్రశాంత వాతావరణంలో భవనం ఉండే విధంగా కేటాయించాలని ఉత్తర్వులిచ్చారు. మూడు విడతల్లో అన్ని పంచాయతీల్లో డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. నిధుల కేటాయింపులో నిర్లక్ష్యంగ్రామీణ ప్రాంతాల్లో విద్య, సాంకేతికత, ఉపాధి అవకాశాలను పెంపొందించడమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. గ్రామీణ యువతకు పోటీ పరీక్షల సిద్ధమయ్యేలా సహాయం చేయడం, ప్రతి గ్రామంలో డిజిటల్ విద్యా వనరులు అందుబాటులో ఉంచడం, వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలను గ్రామ స్థాయికి తీసుకురావడం ద్వారా ప్రతి పంచాయతీలో వీటిని అందుబాటులో ఉంచేలా ప్రణాళికలు చేశారు. కంప్యూటర్లు, హై-స్పీడ్ ఇంటర్నెట్, ప్రింటర్, స్కానర్, బార్‌కోడ్ సిస్టమ్, పుస్తకాలు, పత్రికలు, మ్యాగజైన్లు చదవడానికి టేబుల్స్, కుర్చీలు, యుపిఎస్, విద్యుత్ సౌకర్యం పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఉపయోగపడేలా, పోటీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి డిజిటల్ గ్రంథాలయంలో 50 నుంచి 60 మంది కూర్చునేలా ఆధునిక వసతులు కల్పించాల్సి ఉంది. కానీ గత ప్రభుత్వం వీటిని నిర్మాణానికి నిధులను కేటాయించలేదు. దాంతో అనేకచోట్ల నిర్మాణ పనులు ముందుకు కదలలేదు. 119 గ్రంథాలయాలుకాకినాడ జిల్లాలో మూడు విడతల్లో 119 లైబ్రరీల నిర్మాణాలు మొదలు కావాల్సి ఉంది. కానీ రెండు చోట్ల మాత్రమే నిర్మాణాలు మొదలయ్యాయని సమాచారం. కాకినాడ రూరల్ రమణయ్యపేటలో పునాది దశలో, యు.కొత్తపల్లిలో రూఫ్ లెవెల్ లో నిర్మాణం ఆగిపోయినట్టు ఆయా గ్రామాల యువత తెలిపారు. మిగిలిన కొన్నిచోట్ల స్థలాలు గుర్తింపు జరిగినా ఎక్కడా కూడా నిర్మాణాలు ప్రారంభం కాలేదని సమాచారం. దీనిపై పంచాయతీరాజ్ శాఖ అధికారుల వద్ద కూడా వివరాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వమైనా స్పందించి గ్రామస్థాయిలో డిజిటల్ గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని పలువురు నిరుద్యోగ యువత, విద్యార్థులు కోరుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టి వదిలేసిన నిర్మాణాలను పూర్తి చేసి లైబ్రరీలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నంద్యాలకు నూతన కోర్టుల మంజూరు



న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఘనంగా సన్మానించిన నంద్యాల బార్ అసోసియేషన్.




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఉమ్మడి కర్నూలు జిల్లాకు 22 నూతన కోర్టులు, అందులో భాగంగా కేవలం నంద్యాలకే 4 కోర్టులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ కి పూలమాలలు వేసి, దుశ్శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ నంద్యాల ప్రాంతవాసులకు న్యాయం మరింత చేరువయ్యేలా, పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ఈ నూతన కోర్టుల ఏర్పాటు ఎంతో దోహదపడుతుందని తెలిపారు . న్యాయశాఖ మంత్రి ఫరూక్ బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే నంద్యాల జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు వారు మంత్రి ఫరూక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల కోర్టుతో మరియు ఇక్కడి న్యాయవాద మిత్రులతో నాకు దశాబ్దాల అనుబంధం ఉందని . ఈ రోజు మీ అందరి మధ్య ఇలా సన్మానం పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలు నాపై బాధ్యతను మరింత పెంచాయి అని తెలిపారు. రాష్ట్ర న్యాయశాఖ మంత్రిగా కోర్టులలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా జూనియర్ న్యాయవాదుల సంక్షేమం మరియు కోర్టుల ఆధునీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు . సమాజంలో అణగారిన వర్గాలకు, పేదలకు త్వరితగతిన న్యాయం అందేలా చూడటంలో న్యాయవాదుల పాత్ర కీలకమని, ప్రభుత్వం తరపున వారికి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. తన గెలుపులో మరియు రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన నంద్యాల ప్రజలకు, న్యాయవాద మిత్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బార్ అసోసియేషన్



అధ్యక్షులు హుస్సేన్ బాషా, ఉపాధ్యక్షులు బి.ఎన్.వి. సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి ఎమ్.ఆర్. కృష్ణా రెడ్డి, కోశాధికారి ఎస్. మద్దిలేటి రెడ్డి, జాయింట్ సెక్రటరీ బాలు నాయక్, లైబ్రేరియన్ మద్దిలేటి యాదవ్, మహిళా ప్రతినిధి సౌజన్య, సీనియర్ న్యాయవాదులు రామచంద్రరావు, రాజేశ్వర్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి, బాబు, అనీఫ్, నరసింగరావు, నటరాజ్, తులసి రెడ్డి, రామ్ మోహన్ రెడ్డి, రాము రాయల్, నందం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీని ఆప్కోలో విలీనం అంశంపై జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 30**





వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ & అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ నూరుల్ ఖామర్ ని ఎమ్మిగనూరు వీవర్స్ కో–ఆపరేటివ్ సొసైటీని ఆప్కోలో విలీనం చేసే అంశంపై మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు కామర్తి నాగేశప్ప మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ , జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివప్రసాద్ నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ నీలకంఠ ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు మధు బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు జాయింట్ కలెక్టర్ కి నేతలు వివరిస్తూ ఎమ్మిగనూరు వీవర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ చేనేతల ఆత్మగౌరవానికి, జీవనాధారానికి ప్రతీకగా నిలిచిన సంస్థ అని, డాక్టర్ పద్మశ్రీ మాచని సోమప్ప స్థాపించిన ఈ సొసైటీ ద్వారా వేలాది కుటుంబాలు నేటికీ ఉపాధి పొందుతున్నాయని తెలిపారు. ఇలాంటి చారిత్రక, ఆర్థిక ప్రాధాన్యత కలిగిన సొసైటీని ఆప్కోలో విలీనం చేయడం వల్ల చేనేతలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విలీనం జరిగితే కలిగే అన్యాయాలను వారు వివరిస్తూ..సొసైటీ స్వయం ప్రతిపత్తి పూర్తిగా కోల్పోతుందని, స్థానికంగా నిర్ణయాలు తీసుకునే అధికారం చేనేతల చేతుల్లో ఉండదని తెలిపారు. చేనేత కార్మికులకు నేరుగా లభించే లాభాలు, ప్రోత్సాహకాలు తగ్గిపోవడంతో వారి ఆదాయం తీవ్రంగా పడిపోతుందని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వ వ్యవస్థ పెరగడంతో చేనేతలకు సరైన ధరలు అందక నష్టాలు పెరిగే అవకాశముందని చెప్పారు.స్థానిక అవసరాలకు అనుగుణంగా నడుస్తున్న ఉత్పత్తి, విక్రయ విధానాలు దెబ్బతింటాయని, సంప్రదాయ చేనేత రంగం బలహీనపడుతుందని తెలిపారు. సొసైటీ ద్వారా లభించే ఉపాధి అవకాశాలు తగ్గి, వేలాది కుటుంబాలు నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చేనేతల సంక్షేమానికి ఏర్పాటైన ప్రత్యేక పథకాలు అమలు కావడంలో అంతరాయం కలిగే అవకాశం ఉందని తెలిపారు. ఇది ముమ్మాటికీ చేనేతలపై ఆర్థిక, సామాజిక దాడి అని పేర్కొంటూ, ఈ నిర్ణయం వెనుక చేనేతల అస్తిత్వాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశం ఉందని విమర్శించారు. అలాగే, స్థానిక టిడిపి కూటమి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఈ విలీన ప్రక్రియను సమర్థించడం బాధాకరమని, ఈ నిర్ణయాన్ని చేనేతలు, చేనేత నాయకులు మరియు మాజీ ఎంపీ బుట్టా రేణుక తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేశారు. ఈనెల 31వ తేదీన జరగబోయే సర్వసభ్య సమావేశంలో మూడవ అంశంగా ఉంచిన ఆప్కోలో విలీనం తీర్మానాన్ని తక్షణమే తొలగించాలని, అజెండా కాపీని సవరించాలని డిమాండ్ చేశారు. చేనేతల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై ఇప్పటికే రేణుకమ్మ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ శ్రీ నూరుల్ ఖామర్ చేనేతల ఆందోళనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు, సొసైటీ సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా పాడిపరిశ్రమ

**ఎస్వి వెటర్నరీ వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ నజీర్, పాటిల్**

**క్యాంపస్ (వెటర్నరీ) :పల్లె వెలుగు మార్చి 30**




గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మహారాష్ట్ర యానిమల్ అండ్ ఫిషరీ సైన్సెస్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య నితీన్ వి. పాటిల్ అన్నారు. శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవం యూనివర్సిటీ ఆడిటోరియంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అబ్దుల్ నజీర్, పాటిల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 15 మందికి పిజి, యుజి విద్యార్థులకు గవర్నర్ గోల్డ్ మెడల్స్ అందించారు. 22 మంది బిటెక్ డెయిరీ టెక్నాలజీ విద్యార్థులు, 83 మంది బివిఎస్సి అండ్ఎహెచ్ విద్యార్థులు, 81 మంది ఎంవిఎస్సి విద్యార్థులు, నలుగురు పిహెచ్డి విద్యార్థులు డిగ్రీలను అందుకున్నారు. యువత దేశ భవిష్యత్తుకు మూల స్తంభమని, విద్య ద్వారా సాధించిన జ్ఞానాన్ని సమాజ సేవకు, సమాజాభివృద్ధికి కషి చేయాలని అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. స్నాతకోత్సవం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మలుపు అని అన్నారు. కష్టపడి చదివి డిగ్రీలు, పతకాలు అందుకుంటున్న విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయాల్లో తల్లిదండ్రులు, గురువుల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. యువతలో ఉన్న శక్తి, సృజనాత్మకత దేశ అభివృద్ధికి కీలకమని తెలిపారు. విద్యార్థులు నైతిక విలువలను పాటిస్తూ నిబద్ధతతో తమ వృత్తిని కొనసాగించాలని సూచించారు. వి. పాటిల్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో పశుసంపద పాత్ర గురించి వివరించారు. ప్రపంచ పశుగణాభివృద్ధిలో భారత్ అగ్రస్థానంలో ఉందన్నారు. దేశంలోని 70 శాతం గ్రామీణ కుటుంబాలకు పశుపోషణే జీవనాధారమని తెలిపారు. వాతావరణ మార్పులు, కొత్త రకాల వ్యాధులు పశుసంపదకు ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం వ్యాధులు వచ్చాక చికిత్స చేయడం కాకుండా, ముందస్తు నివారణపై వెటర్నరీ వైద్యులు దృష్టి సారించాలని సూచించారు. పట్టభద్రులు కేవలం ఉద్యోగాల కోసం వెతకకుండా, అంకుర సంస్థల ద్వారా పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జెవి రమణ, రిజిస్ట్రార్ ఆచార్య ఆర్ విను పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్స్ బిల్లు 2026ను వెనక్కి తీసుకోవాలి

**ఆంధ్ర ట్రాన్స్ హిజ్రా స్వాభిమాన సభ**

**అమరావతి బ్యూరో : పల్లె వెలుగు మార్చి 30**




ట్రాన్స్‌జెండర్స్ హక్కులను పరిరక్షించేందుకు 2019లో అమలులోకి వచ్చిన చట్టానికి సవరణగా తీసుకొచ్చిన 2026 బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆంధ్ర ట్రాన్స్ హిజ్రా స్వాభిమాన సభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ బిల్లు ట్రాన్స్‌జెండర్స్ హక్కులు, గౌరవం, స్వేచ్ఛను దెబ్బతీసేలా ఉందని పౌరసంఘాలు, హక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, వివక్ష రహిత హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛ, గౌరవంతో జీవించే హక్కులకు ఈ బిల్లు విరుద్ధంగా ఉండే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. విజయవాడ బాలోత్సవ భవన్‌లో ఆంధ్ర ట్రాన్స్ హిజ్రా స్వాభిమాన సభ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి సావిత్రి, ట్రాన్స్‌జెండర్స్ అసోసియేషన్ సభ్యులు నీరజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్ సమూహాల జాతీయ నాయకులు రచన ముద్రబోయిన మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్లు తమ లింగ గుర్తింపు స్వతంత్రంగా ప్రకటించుకోవడాన్ని నిరాకరిస్తూ బిల్లులో మార్పులు చేయడం శోచనీయన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ఈ బిల్లులో నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సవరణ బిల్లులో ట్రాన్స్‌జెండర్ నిర్వచనాన్ని కుదించారని, అనేక లింగ వైవిధ్య సమూహాలు చట్ట పరిరక్షణకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. గుర్తింపు ప్రక్రియలో వైద్య, పరిపాలనా అడ్డంకులు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ బిల్లు ట్రాన్స్‌జెండర్ సమూహాలను బజారున పడేసేలా ఉందన్నారు. ఐద్వా సీనియర్ నాయకులు డి రమాదేవి మాట్లాడుతూ.. పౌర సంఘాలు, ట్రాన్స్‌జెండర్స్ ప్రతినిధులు ఈ బిల్లుపై విస్తృతస్థాయి సంప్రదింపులు జరపాలని కోరారు. అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ట్రాన్స్‌జెండర్స్ లింగ నిర్ధారణ విధానం గోప్యతకు భంగం కలిగించేలా చట్టం చేయడానికి మోడీ, ఆర్ఎస్ఎస్ మనువాద విధానాలే కారణమని పేర్కొన్నారు. ఈ సవరణలు ఉపసంహరించే వరకూ దేశవ్యాప్త ఆందోళనలు చేయాల్సిన స్థితికి నెట్టారని తెలిపారు. ఆరోగ్యం, విద్య, ఉపాధి, సామాజిక భద్రత వంటి రంగాల్లో ట్రాన్స్ జెండర్లకు బలమైన రక్షణ కల్పించేలా చట్టాన్ని సవరించాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం కూడా ఈ అంశంపై స్పష్టమైన వైఖరి ప్రకటించి, ట్రాన్స్‌జెండర్స్ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి, సమగ్ర విధానాన్ని రూపొందించాలని అన్నారు.సమానత్వం, గౌరవం, సామాజిక న్యాయం అనే రాజ్యాంగ విలువలను కాపాడే దిశగా చర్యలు తీసుకోవడం అత్యవసరమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలను ట్రాన్స్‌జెండర్స్‌కు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాన హక్కులు, గౌరవం, భద్రత కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏప్రిల్ మొదటి వారంలో విజయవాడలో ప్రదర్శనకు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్ జాతీయ నాయకులు మోనాలిసా, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు కె శ్రీదేవి, వై సత్యవతి, పి దుర్గా భవాని, ఎన్ఎఫ్ఐడబ్ల్యు ప్రతినిధి భూమిక బిందు, సామాజికవేత్త వసుంధర, పిఒడబ్ల్యు ప్రతినిధి పి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురి హత్య కేసులో 12 మందికి జీవిత ఖైదు

**ఫ్యాక్షన్ హత్య జరిగిన 14 ఏళ్లకు కోర్టు తీర్పు వెల్లడి**

**ఆళ్లగడ్డ /నంద్యాల అర్బన్ : పల్లె వెలుగు మార్చి 30**



రాయలసీమలో 14 ఏళ్ల క్రితం సంచలనం సృష్టించిన పెద్ద చింతకుంట గ్రామంలో జరిగిన ఫ్యాక్షన్ హత్య కేసులో నంద్యాల కోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. 2012 ఫిబ్రవరి 22న నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చింతకుంటలో ఇంజేటి కృష్ణారెడ్డి ఇంటిపై ప్రత్యర్థులు దాడి చేసి నలుగురిని కత్తులతో దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనలో కృష్ణారెడ్డితో పాటు ఆయన భార్య గోవిందమ్మ, కుమారుడు మల్లికార్జున రెడ్డి, మరొకరు మృతి చెందారు. ఈ కేసులో స్థానిక పోలీసులు మొత్తం 19 మందిపై కేసు నమోదు చేశారు. కేసు విచారణ సమయంలో ఏడుగురు నిందితులు మృతి చెందగా, మిగిలిన 12 మంది పై అభియోగాలు రుజువయ్యాయి. దీంతో ఈ కేసులో నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్న రాజా సంచలన తీర్పు ఇస్తూ 12 మంది నిందితులకు జీవిత ఖైదు విధించారు. ఈ తీర్పుతో దీర్ఘకాలంగా కొనసాగిన కేసుకు ముగింపు లభించింది. ఇంజేటి శివకుమార్ రెడ్డి, కుందూరు రామిరెడ్డి, హుస్సేన్ వలి, కమాల్ వలి, కమ్ముబాయ్ గారి మహబూబ్ బాషా, బాబు బాషా, చిన్న మాబువలి, ఫకీర్ వలి, చాంద్ బాషా, పెద్ద అంకాలు, పొట్టి తిరుపాలు, లక్కు శ్రీనులకు జీవిత ఖైదు ఖరారు అయినట్టు కోర్టు వర్గాలు తెలిపాయి. దోషులను నంద్యాల స్పెషల్ జైలులో వసతి లేనందున ఆళ్లగడ్డ సబ్‌జైలుకు తరలించారు. కాగా గ్రామంలో ఒకేసారి 12 మందికి జీవిత ఖైదు పడడంతో కోర్టు వద్ద తమ వారిని చూసి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

# రామయ్యకు నవనీత కృష్ణాలంకారం

**ఒంటిమిట్ట : పల్లె వెలుగు మార్చి 30**



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం రాములవారికి నవనీత కృష్ణాలంకారం చేశారు.. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, చెక్కభజనలు, కోలాటాలతో, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా నిర్వహించారు. యాత్రికులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు హనుమంత వాహనంపై కోదండరాముడిని ఊరేగించారు. రాములోరి కల్యాణానికి పటిష్ట ఏర్పాట్లు : జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎస్ సవిత ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి కల్యాణాన్ని నిర్వహించేందుకు అందరూ కలిసి బాధ్యతయుతంగా పనిచేసే విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. సోమవారం కల్యాణ వేదిక వద్ద ఏర్పాట్లను కలెక్టర్ శ్రీధర్, టిటిడి జెఇఒ వి వీరబ్రహ్మంతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం టిటిడి అతిథి గృహంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ రెండవ తేదీన జరిగే రాములవారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. గ్యాలరీలలో తాగునీరు ప్రసాదాల పంపిణీ, ఎక్కడ యాత్రికులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ భారీ సంఖ్యలో యాత్రికులు విచ్చేసే అవకాశం ఉన్నందున భద్రత, పార్కింగ్, అన్న ప్రసాదాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామన్నారు. టిటిడి జెఇఒ వి వీరబ్రహ్మం, సివిఎస్ఒ మురళీకృష్ణ, నచికేత్ విశ్వనాథ్ భద్రత ఏర్పాట్లను వివరించారు. సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఎఎస్పి మనోజ్ రామ్నాథ్ హెడ్గే, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, టిడిపి నాయకులు భూపేష్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, జగన్ మోహన్ రాజు, అధికారులు పాల్గొన్నారు.

# సబ్‌జైలును తనిఖీ చేసిన హోం మంత్రి

**శక్తి టీమ్స్ పనితీరుపై సమీక్ష**

**విజయనగరంకోట : పల్లె వెలుగు మార్చి 30**



విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా స్థానిక సబ్ జైలును, రూరల్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా హోం మంత్రి అనిత తనిఖీ చేశారు. జైలులో రికార్డులను పరిశీలించి, ఖైదీలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులు, సిసి కెమెరాల పనితీరు, మహిళా భద్రత కోసం పనిచేస్తున్న 'శక్తి టీమ్స్' పనితీరుపై సమీక్ష నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలోని ప్రతి స్కూలు, కాలేజీలను శక్తీ టీం సందర్శించి 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మహిళలు, పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషన్ పరిసరాలలో వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి జిల్లా కేంద్రంలో ఒక ప్రదేశాన్ని గుర్తించి అక్కడకు తరలించాలని సూచించారు. పోలీసు స్టేషను పరిధిలో జరుగుతున్న క్రైమ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి పోలీసు అధికారులకు కొన్ని సూచనలు చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com